teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

**రాష్ట్రంలోని 15 జిల్లాలకు "హీట్ వేవ్" ఆరెంజ్ అలర్ట్ జారీ**

కొన్ని జిల్లాల్లో 3 నుంచి 4 డిగ్రీల మేర పెరగనున్న ఉష్ణోగ్రతలు

హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

.. వివరాలు 2లో




ములుగు | సంపుటి : 02 | సంచిక : 349 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 2 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# హైదరాబాద్‌లో నీటికి కటకట..!

మార్చి 27న ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన వ్యవసాయ శాఖ

హైదరాబాద్‌లో నీటి ఎద్దడికి ముందుజాగ్రత్త చర్యలు

ఇటీవల అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి





## తక్కువ వర్షపాతంతో రాష్ట్రంలో కరువు ఛాయలకు అవకాశం

తెలంగాణలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. వర్షాబావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లన్నీ ఎండిపోతున్నాయి. దీంతో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ నీటికి కటకట ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు నిపుణులు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాలు తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నాయి. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈశాన్య

మిగతా 2 లో




## మార్చి నెలకు గానూ రూ.1.78 లక్షల కోట్ల పన్ను వసూళ్లు

దేశంలో మరోసారి భారీగా నమోదైన వస్తు సేవల పన్ను వసూళ్లు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు (+ూు) మరోసారి భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ రూ.1.78 లక్షల కోట్ల వసూళ్లు జరిగినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లు 11.5 శాతం మేర పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో (2023-24) మొత్తంగా రూ.20.14 లక్షల


మిగతా 2 లో

## బీఆర్ఎస్ ముఖ్య నేతల కనుసన్నల్లోనే ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ విచారణలో బయల్పడుతున్న విస్తుపోయే నిజాలు

మునుగోడు, హుజూరాబాద్, దుబ్బాక బై పోల్లో పెరిగిన నిఘా

ఓ వర్గానికి చెందిన అధికారులతో స్పెషల్ టీమ్ ఏర్పాటు




ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనాలు నమోదు అవుతూనే ఉన్నాయి. దర్యాప్తు చేస్తున్న కొద్దీ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెనుక దాగిన వసూళ్ల దందా బట్టబయలు అవుతోంది. తాజాగా ఈ కేసులో ఏ-4 నిందితుడిగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్ట్ లో పోలీసులు సంచలన విషయాలు పేర్కొన్నారు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా బీఆర్ఎస్ ముఖ్య నేతల కనుసన్నల్లోనే జరిగిందని, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశామని, దాని ద్వారా ప్రతిపక్ష పార్టీల ముఖ్య నాయకులు, వారి కుటుంబ సభ్యులు, వారికి ఆర్థికంగా సపోర్ట్ చేసే వ్యాపారవేత్తల కార్యకలాపాలపై ఎక్కువగా దృష్టి పెట్టామని అంగీకరించినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో

మిగతా 2 లో



## ఫీజులు పెంచడం విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేయడమె

టెట్ ఫీజులను భారీగా పెంచడంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం

ఫిజు రాయితీ కోసం సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజులను భారీగా పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. టెట్ ఫీజు పెంచడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని విస్మరించడం విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేయడమేనని మండిపడ్డారు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. అనేక కష్టాలకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం బాధాకరమన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని

మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు జ్యుడిషియల్ రిమాండ్

ఏప్రిల్ 15 వరకు రిమాండ్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది కోర్టు

సీఎం హెూదాలో తీహార్ జైలుకు వెలుతున్న మొదటి సీఎం కేజ్రీవాల్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు. ఏప్రిల్ 15వ తేదీ వరకు రిమాండ్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది కోర్టు. వారం రోజులుగా ఈడీ కస్టడీలో ఉన్న ఆయనకు

మిగతా 2 లో



## రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేర్చనున్న టీఎస్ఆర్టీసీ

ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించిన ఎండీ వీసీ సజ్జనార్

తలంబ్రాల బుకింగ్ కు ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో పవిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మేడారం జాతర అమ్మవార్ల ప్రసాదాలను భక్తుల ఇంటి వద్దకే చేర్చింది ఆర్టీసీ. తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలు జరుగుతాయి. అయితే భద్రాద్రి నుంచి

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఆదాయ పన్ను శాఖ

రూ.3500 కోట్ల పన్ను బకాయిలకి జూలై 24 వరకు గడువు విధింపు




న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ రిలీఫ్ ఇచ్చింది. రూ.3500 కోట్ల పన్ను బకాయిల విషయంలో జూలై 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఆదాయపన్ను శాఖ సుప్రీంకోర్టులో తెలిపింది. ఇప్పటికే పన్ను బకాయిలు చూపించి కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల నుంచి ఐటీ శాఖ 135 కోట్ల రూపాయలను రికవరీ

మిగతా 2 లో

## ట్విట్టర్ ట్వీట్ హామీకి రైతును కలిసిన మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఎవరికైనా హామీ ఇస్తే వారికి ఇచ్చిన మాట తప్పకుండా కేటీఆర్ కలుస్తుంటారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. తాజాగా ట్విట్టర్ వేదికగా ఇచ్చిన మాట ప్రకారం సోమవారం నల్గొండ జిల్లాల్లోని రైతును కేటీఆర్ కలిశారు. తమ పంటలు అన్ని

మిగతా 2 లో

# వాయిదా పడ్డ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్

*పార్లమెంట్ ఎన్నికల కోడ్ కారణంగా కలెక్టర్‌కు ఈసీ ఆదేశాలు జారీ*




మహబూబ్ నగర్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ వాయిదా పడింది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాయిదా వేయాలని స్థానిక కలెక్టర్‌కు ఈసీ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే, రేపు జరగాల్సిన కౌంటింగ్ వాయిదా పడగా జూన్ 2వ తేదీకి వాయిదా వేస్తూ మరో తేదీని ప్రకటించారు. మరోవైపు ఇప్పటికే అధికారులు కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఫలితాలపై అధికార పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ గెలుపు ధీమాతో ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవినాయక్ కౌంటింగ్ సిబ్బందితో సమీక్షించారు. కౌంటింగ్ నిర్వహించే బాయ్స్ కాలేజ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫలితాలపై అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్రమంలో వాయిదా పడటం ఆసక్తికరంగా మారింది.

# వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య

*పొలం బాట పేరుతో కేసీఆర్ వి అసత్యాలు ప్రచారాలు : కొండా సురేఖ*



వరంగల్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. కావ్య పేరును అధిష్టానం అధికారికంగా ప్రకటిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం తన తండ్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటుగా కావ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కేసీఆర్ కు తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు మంత్రి కొండా సురేఖ. పొలం బాట పేరుతో కేసీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సెక్రటేరియట్ కు కూడా రాని కేసీఆర్ కు ఇప్పుడు రైతులు గుర్తు రావడం విడ్డురమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కడుగుతుందన్నారు మంత్రి కొండా సురేఖ. రేవంత్ రెడ్డి మీద మంచి మర్యాద లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఫోన్ ట్యాపింగ్ లో కేటీఆర్ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. ఈ కేసులో కేసీఆర్ జైలుకు వెళ్లిన ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. జైలుకు పోవడానికి ముందే సీఎం రేవంత్ రెడ్డిని తిట్టాలని కేటీఆర్ చూస్తున్నాడని ఆరోపించారు కొండా సురేఖ.

# బీఆర్ఎస్ ముఖ్య నేతల కనుసన్నల్లోనే ట్యాపింగ్

మొదటి పేజీ తరువాయి

ఉన్న కొంత మంది అనుమానిత నేతలపై కూడా నిఘా పెట్టామని తెలిపారు. మునుగోడు, హుజూరాబాద్, దుబ్బాక బై పోల్ సమయంలో నిఘా పెంచామని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. 2016 నుంచి ఓ వర్గానికి చెందిన అధికారులతో స్పెషల్ టీమ్ ను ఏర్పాటు చేసుకున్నట్లు అంగీకరించారు. భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజు చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. అలాగే దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘున్ రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి, ఇక మునుగోడు బై ఎలక్షన్ టైమ్ లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెందిన రూ.3.50 కోట్ల స్వాధీనం చేసుకున్నామని ఒప్పుకున్నారు. 2018, 2023 ఎన్నికల్లో, దుబ్బాక, మునుగోడు బై ఎలక్షన్ లో బీఆర్ఎస్ కోసం టాస్క్ ఫోర్స్ వాహనాల్లో డబ్బులు తరలించినట్లు అంగీకరించారని, టాస్క్ ఫోర్స్ టీమ్ కు ఆ వాహనాలను ఓ మాజీ ఐఏఎస్ అధికారి సమకూర్చినట్లు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మార్చి నెలకు గానూ రూ.1.78 లక్షల కోట్ల పన్ను వసూళ్లు

మొదటి పేజీ తరువాయి

కోట్ల మేర జీఎస్టీ వసూలైంది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత 2023 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.87 లక్షల కోట్లు వసూలైంది. ఆ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. మొత్తం వసూళ్లలో సీజీఎస్టీ వాటా రూ.34,532 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూ.43,746 కోట్లు, ఐజీఎస్టీ రూ.87,947 కోట్లుగా ఉంది. సెస్సుల రూపంలో మరో రూ.12,259 కోట్లు వచ్చింది. అంతకుముందు ఏడాది సగటున నెలకు 1.5 లక్షల కోట్లు చొప్పున జీఎస్టీ వసూళ్లు జరగ్గా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 1.68 లక్షల కోట్లకు పెరిగింది. రాష్ట్రాల వారీగా చూస్తే తెలంగాణలో గతేడాది మార్చిలో రూ.4804 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ మొత్తం 5,399 కోట్లకు పెరిగింది. 12 శాతం వృద్ధి నమోదైంది. ఏపీలో 16 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది రూ.3,532 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు రూ.4082 కోట్లకు పెరిగాయి.

# హైదరాబాద్‌లో నీటికి కటకట..!

మొదటి పేజీ తరువాయి

రుతుపవనాల ఎఫెక్టుతో తక్కువ వర్షపాతం సంభవించి తెలంగాణను కరువు ఛాయలు అలుముకునే ముప్పు ఉందంటూ మార్చి 27న వ్యవసాయ శాఖ తెలంగాణ ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది.



**వ్యవసాయ శాఖ నివేదికలోని ప్రధాన అంశాలు**

- సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఏటా నమోదయ్యే వర్షపాతంలో 14 శాతం ఈశాన్య రుతుపవనాల ద్వారానే కురుస్తుంటుంది.
- ప్రతి సంవత్సరం అక్టోబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో తెలంగాణలో ఈశాన్య రుతుపవనాల సగటు సాధారణ వర్షపాతం 113.20 మి.మీ. అయితే గతేడాది ఆ టైంలో రాష్ట్రంలో కురిసిన వర్షపాతం మాత్రం 53.45 మి.మీ మాత్రమే.
- ప్రతి సంవత్సరం జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యకాలంలో తెలంగాణలో 12 మి.మీ వర్షపాతం నమోదవుతుంటుంది. అయితే ఈ ఏడాది అదే టైంలో కేవలం 1.1 మి.మీ వర్షం కురిసింది.
- ప్రతి సంవత్సరం మార్చి నుంచి మే మధ్యకాలంలో తెలంగాణలో 3.9 మిమీ వర్షం కురుస్తుంటుంది. అయితే ఇప్పటివరకు కేవలం 0.2 మిమీ వర్షపాతం నమోదైంది.
- ఓవైపు హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల వినియోగం పెరుగుతూపోతోంది. కానీ మరోవైపు కృష్ణా బేసిన్‌లోని శ్రీశైలం, జూరాల, నాగార్జునసాగర్, శ్రీదాపసాగర్, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, మధ్యమానేరు, దిగువ మానేరు, కడెం రిజర్వాయర్లలో నీటిమట్టాలు తగ్గుతున్నాయి. కృష్ణా బేసిన్‌లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాలు లేవు. దీంతో ఎగువ భాగం నుంచి నీరు వచ్చి చేరక జలాశయాలు ఖాళీ అవుతున్నాయి.
- 2024 మార్చి 27 నాటికి తెలంగాణలోని అన్ని ప్రధాన రిజర్వాయర్‌లలో కలుపుకొని దాదాపు 287.06 టీఎంసీల నీటి వనరులు ఉన్నాయి. గతేడాది ఇదే టైంలో ఆయా జలాశయాల్లో నీటి నిల్వ అత్యధికంగా 434.13 టీఎంసీలు ఉండేది. అంటే రిజర్వాయర్లలోని నీటిమట్టాలు గతేడాది కంటే ఈసారి సగానికి సగం తగ్గిపోయాయి.
- ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలోని రైతులు భూగర్భ జలాలపై ఆధారపడక తప్పడం లేదు. అతి వినియోగం వల్ల రాష్ట్రంలో భూగర్భ జల మట్టాలు కూడా తగ్గుతున్నాయి.
- ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రంలో సగటు భూగర్భ జలమట్టం 8.70 అడుగులకు చేరుకుంది. గతేడాది ఫిబ్రవరిలో ఇది 7.34 అడుగులుగా ఉండేది.

# ఫీజులు పెంచడం విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేయడమె

మొదటి పేజీ తరువాయి

హరీశ్ రావు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెట్ ఒక పేపర్ రాసినా, రెండు పేపర్లు రాసినా ఫీజు రూ.400లు మాత్రమే ఉందన్న హరీశ్ రావు ఇప్పుడు టెట్ ఒక పేపర్‌కు రూ.1,000, రెండు పేపర్లకు రూ.2,000 ఫీజుగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఎస్ఈ నిర్వహించే సీ టెట్‌తో పోల్చితే టెట్ ఫీజులు రెట్టింపుగా ఉన్నాయని హరీశ్ రావు చెప్పారు. రిజర్వుడ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా జనరల్ కేటగిరీ విద్యార్థులతో సమానంగా ఒకే తరహా ఫీజులను అమలు చేయడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని ధ్వజమెత్తారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సీ-టెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సీబీఎస్ఈ ఫీజు రాయితీని అమలు చేస్తున్నారని కానీ, టెట్‌లో మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.టెట్ ఫీజుల పెంపు, రిజర్వుడ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకపోవడాని నిరసిస్తూ బీఈడీ, డీఎడ్ అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నారన్నారు. పుస్తకాలు వదిలి రోడ్లకెక్కి ఉద్యమిస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని హరీశ్ రావు మండిపడ్డారు. ఇదేనా? ఇందిరమ్మ రాజ్యం?, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? అని ప్రశ్నించారు. నిరుద్యోగుల నుంచి రూపాయి ఫీజు తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఫీజుల పేరుతో నిరుద్యోగుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వెంటనే టెట్ ఫీజులు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులు, నిరుద్యోగుల తరఫున పోరాటం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

## భారీగా పెరిగిన టెట్ ఫీజులు

తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం టెట్ ఫీజులను భారీగా పెంచడంపై నిరుద్యోగాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టెట్ దరఖాస్తుకు తెలంగాణ విద్యాశాఖ ఇటీవల రుసుములను భారీగా పెంచిన విషయం తెలిసిందే. గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200 రుసుము ఉండగా, దాన్ని రూ.వెయ్యికి పెంచింది. రెండు పేపర్లు రాస్తే గతంలో రూ.300 రుసుము ఉండగా, దాన్ని రూ.2,000కు పెంపుదల చేసింది. ఈ మేరకు టెట్‌కు సంబంధించిన సమాచార పత్రాన్ని శుక్రవారం విడుదల చేసింది. ఇందులో రుసుముల వివరాలు, ఇతర అంశాలను వెల్లడించింది.

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు జ్యుడిషియల్ రిమాండ్

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దీంతో తీహార్ జైలుకు తరలిస్తున్నారు అధికారులు. సీఎం హోదాలో తీహార్ జైలుకు వెళుతున్న మొదటి సీఎంగా కేజ్రీవాల్ నిలిచారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ ను మార్చి 24న ఈడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోమవారంతో ఈడీ కస్టడీ ముగియడంతో ఆయనను కోర్టులో హాజరుపర్చారు అధికారులు. లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసు దర్యాప్తునకు కేజ్రీవాల్ సహకరించడం లేదని తప్పించుకునే సమాధానలు చెబుతున్నారంటూ కోర్టుకు తెలిపింది ఈడీ. కేజ్రీవాల్ తన డిజిటల్ పరికరాల పాస్ వార్డ్స్ కూడా ఇవ్వలేదని విచారణ ఇంకా చేయాల్సి ఉందని కోర్టుకు తెలిపింది ఈడీ. కేజ్రీవాల్ తప్పించుకునే సమాధానాలు నాకు తెలీదు అన్న సమాధానాలు మాత్రమే ఇచ్చారంటూ ఈడీ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చింది. ఈడీ వాదనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు సీఎం కేజ్రీవాల్ కు ఏప్రిల్ 15వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఇదే సమయంలో తీహార్ జైలులో ప్రత్యేక ఆహారం, మందులు, పుస్తకాలు మతపరమైన లాకెట్‌ను కలిగి ఉండటానికి అనుమతి కోరుతూ అప్లికేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు. భగవద్గీత, రామాయణం, హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ వంటి పుస్తకాలను జ్యుడీషియల్ కస్టడీలో చదవడానికి కోర్టును అనుమతి కోరారు కేజ్రీవాల్ తరపు లాయర్లు. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది ఉంది కోర్టు.

# రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేర్చనున్న టీఎస్ఆర్టీసీ

మొదటి పేజీ తరువాయి


తలంబ్రాలను చాలా మంది కావాలని కోరుకుంటారు. అలాంటి భక్తులకు టీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలను భక్తులకు అందించాలని నిర్ణయం తీసుకుంది టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేర్చనుంది. ఈ పవిత్ర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను ఆవిష్కరణ తర్వాత తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. అయితే రాములోరి తలంబ్రాలను కావాలనుకునే భక్తులు టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత సీతారాముల కల్యాణోత్సవం అనంతరం తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేయనుంది. భద్రాద్రిలో రాములోరి కల్యాణ తలంబ్రాలకు ఎంతో విశిష్టత ఉందనీ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. వీటిని భక్తులు తమ ఇంట్లో ఉంచుకోవాలని అనుకుంటారని చెప్పారు. ఈ క్రమంలోనే భక్తుల ఇంటికే తలంబ్రాలను చేర్చాలని రెండేళ్ల క్రితమే టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఆర్టీసీ ప్రయత్నానికి భక్తుల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందని సజ్జనార్ చెప్పారు. సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారని అన్నారు. 2022లో 89వేల మంది భక్తులు తలంబ్రాలను బుక్ చేయగా 2023లో ఏకంగా 1.17 లక్షల మంది భక్తులకు తలంబ్రాలను డెలివరీ చేసినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-23450033, 040-69440000, 040-69440069 ను సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఆదాయ పన్ను శాఖ

మొదటి పేజీ తరువాయి

చేసింది. అయితే, దీనిపై కాంగ్రెస్ పార్టీ ముందుగా హైకోర్టు ఆశ్రయించగా అక్కడ ఊరట దొరకకపోవడంతో ఆ తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లింది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం ఉన్నత న్యాయస్థానం విచారణ చేసింది. ఈ సందర్భంగా సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు ముగిసే వరకు ఏ పార్టీని ఆదాయపన్ను శాఖ నుంచి బకాయిల విషయంలో ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని తెలియజేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తదుపరి విచారణను జూలై 24వ తేదీకి వాయిదా వేసింది. ఇక, 2017- 2018 నుంచి 2020- 2021 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీలతో కలిపి 1,823 కోట్ల రూపాయలను చెల్లించాలని శుక్రవారం ఐటీ శాఖ నోటీసులు పంపింది. ఆదివారం 1744 కోట్ల రూపాయలు కట్టాలని మరో నోటీసులు ఇచ్చింది. అయితే, 2014-15 నుంచి 2016- 17 అసెస్‌మెంట్ సంవత్సారాలకు సంబంధించిన పూర్తి మొత్తాన్ని ఆ నోటీసులో ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం లోక్ సభ ఎన్నికల వేళ పన్ను ఉగ్రవాదంతో ప్రధాన ప్రతిక్షాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపణలు చేస్తున్నాయి. ఇక, ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ కి కూడా ఫిర్యాదు చేసింది.

# రాష్ట్రంలోని 15 జిల్లాలకు "హీట్ వేవ్" ఆరెంజ్ అలర్ట్ జారీ




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజూ 43 డిగ్రీల మార్క్ ను దాటుతున్నాయి ఉష్ణోగ్రతలు. దీంతో ఉదయం నుంచే మొదలవుతోంది ఉక్కపోత. ఇక తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 5 రోజుల పాటు మరింత తీవ్రంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తరుణంలోనే సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్రంలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. ఉత్తర తెలంగాణ జిల్లాలకు అధికంగా వడగాడ్పుల ముప్పు ఉంటుందని హెచ్చరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. సోమవారం నుంచి కొన్ని జిల్లాల్లో 3 నుంచి 4 డిగ్రీల మేర పెరగనున్నాయి ఉష్ణోగ్రతలు. ఎండల తీవ్రత ఉన్న తరుణంలో ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించింది ఐఎండీ.

# ట్విట్టర్ ట్వీట్ హామీకి రైతును కలిసిన మాజీ మంత్రి కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎండిపోయి అప్పుల పాలయ్యామని, కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని మళ్ళీ కేసీఆరే సీఎం కావాలని రైతు మల్లయ్య ఒక వీడియోలో పేర్కొన్నారు. రైతు మల్లయ్య వీడియో చూసి చలించిపోయి నల్గొండ వచ్చినప్పుడు మల్లయ్యను తప్పకుండా కలుస్తా అని ఇటీవల ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు. ఇచ్చిన మాట నిలుపుకుంటూ ఇవాళ నల్లగొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామంలో రైతు మల్లయ్యను మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆ రైతుకు భరోసా ఇచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ప్రథమ చికిత్సే పదివేలు!

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని మహాత్ముడు ఏనాడో చెప్పారు. గ్రామ స్వరాజ్యం వెల్లివిరియాలన్నది ఆయన ప్రగాఢ వాంఛ. అయితే మహాత్ముడి అనేక ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమైన జాతి నేతల పుణ్యమాని, ఆ మహానుభావుడి గ్రామ స్వరాజ్య ఆంకాక్ష సైతం అందనంత దూరంలోనే ఆగిపోయింది. పచ్చటి పొలాలను కబళించి, ఆకాశ హర్మ్యాలను నిర్మించి అదే అభివృద్ధి అంటూ రొమ్ములు విరుచుకుంటున్న ప్రభుత్వాల తీరుతో పల్లెసీమల రూపురేఖలు మారిపోతున్నాయి. ఇప్పటికీ విద్య, వైద్య సౌకర్యాలు లేని పల్లెటూళ్లు భారతావనిలో బోలెడు! ముక్కుపచ్చలారని తమ పిల్లలకు దూరాభారాలకోర్చి చదువు చెప్పించలేని తల్లిదండ్రులు వారిని పసితనంలోనే పొలాల బాట పట్టిస్తున్నారు. ఇక వైద్య సౌకర్యాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. పల్లెటూళ్ల సంగతి అలా ఉంచి, మండల కేంద్రాల్లోనూ ఎంబిబిఎస్ చదివిన డాక్టర్లు, కనీస సౌకర్యాలు ఉన్న ఆస్పత్రులకు ఇప్పటికీ దిక్కులేదు. ఫలితంగా రోగం రొష్టూ వస్తే, గ్రామీణ వైద్యుల (ఆర్‌ఎంపి)ను ఆశ్రయించక పల్లె జనానికి తప్పడం లేదు. ఆర్‌ఎంపిలకు వైద్యశాస్త్రపరంగా డిగ్రీలేమీ ఉండవు. ఎంబిబిఎస్ లేదా ఆపై చదువులు చదివి డాక్టర్ డిగ్రీ తీసుకున్నవారి వద్ద కొంతకాలం పని చేసి, ఆ అనుభవంతో వైద్య సేవలు మొదలుపెట్టే ఆర్‌ఎంపిలు చేయవలసింది అక్షరాలా ప్రథమ చికిత్స మాత్రమే. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో 'దుకాణాలు' తెరిచే కొందరు ఆర్‌ఎంపిలు తమ అర్హతానర్హతలను పక్కనబెట్టి, డాక్టర్లుగా చెలామణీ అవుతూ అమాయక జనాల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. ఆర్‌ఎంపిలు రోగికి మందుల చీటీ రాయడం, ఇంజక్షన్ ఇవ్వడం వంటివి కూడా నేరమే. కానీ వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరికలను పెడచెవిన పెట్టి, ఏకంగా బహుళ అంతస్తుల ఆస్పత్రులు నిర్మించి, వాటిలో రోగులకు పడకలు సైతం ఏర్పాటు చేసి, డబ్బులు దండుకున్న ఆర్‌ఎంపిలు ఉన్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. ఆర్‌ఎంపిల విధివిధానాల గురించి అవగాహన లేని గ్రామీణ ప్రాంత ప్రజలు జలుబు వచ్చినా, జబ్బు చేసినా వారినే ఆశ్రయిస్తూ, అనేక సందర్భాల్లో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అర్హత లేకుండా వైద్యం చేయడాన్ని గర్హిస్తూ తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ తాజాగా ఆర్‌ఎంపిలపై కొరడా ఝుళిపించింది. స్థాయికి మించి వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యులను ఉపేక్షించబోమంటూ హెచ్చరికలు జారీ చేయడం శుభ పరిణామమే. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం ప్రకారం ఆర్‌ఎంపిలు రోగ నిర్ధారణ చేసి, మందులు ఇవ్వడం, సెలైన్ ఎక్కించడం, అబార్షన్లు, కాన్పులు వంటివి చేయడం శిక్షార్హం. తమ పేరు ముందు 'డాక్టర్' అని పెట్టుకోకూడదని, క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోమ్ అంటూ బోర్డులు పెట్టి రోగులను తప్పుదారి పట్టించకూడదని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది.

కానీ తమ పేరు ముందు డాక్టర్ అని లేని ఆర్‌ఎంపిలను వేళ్లపై లెక్కపెట్టవచ్చునంటే అతిశయోక్తి కాదు. ఆర్‌ఎంపిల ఉదంతం ఇలా ఉంటే, నకిలీ డాక్టర్ల బెడద కూడా పెచ్చుమీరిపోతోంది. తప్పుడు సర్టిఫికెట్లతో కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలనే బురిడీ కొట్టించి వైద్యులుగా చెలామణి అవుతూ, అడపాదడపా పోలీసులకు పట్టుబడుతున్న నకిలీల బాగోతాలు చూస్తూనే ఉన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలన్న సదుద్దేశంతో గత ప్రభుత్వం తెలంగాణలో పల్లె దవాఖానాల పేరిట ఆస్పత్రుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి ఆస్పత్రిలోనూ ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌తో పాటు కొంత మంది వైద్య సిబ్బందిని నియమించి ఉచిత వైద్య సేవలను కొంత వరకూ అందుబాటులోకి తెచ్చింది. వీటిని విస్తరిస్తూనే, ఆర్‌ఎంపిలు అందించే వైద్య సేవలపై గ్రామీణుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రథమ చికిత్స చేసే ఆర్‌ఎంపిలకు తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడవచ్చు. వాస్తవానికి, గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2009లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 వేల మంది ఆర్‌ఎంపిలకు ప్రభుత్వ ఆస్పత్రులలో కమ్యూనిటీ పారామెడికల్ ట్రైనింగ్ ఇచ్చేందుకు నిర్ణయించారు.

ఆర్‌ఎంపిల వైద్య సేవలకు నాణ్యతను జోడించడమే లక్ష్యంగా జిఒ 428ని జారీ చేసి, తదనుగుణంగా శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని ఆరంభించారు. అయితే నిధుల లేమి కారణంగా దీనికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆర్‌ఎంపి, పిఎంపిలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. మునుపు ఆగిపోయిన ఈ శిక్షణకు మళ్లీ శ్రీకారం చుట్టి ఆర్‌ఎంపిల వైద్య సేవలను పరిపుష్టం చేస్తే, నాణ్యమైన ప్రథమ చికిత్సా సౌలభ్యాన్ని గ్రామాలకు అందుబాటులోకి తెచ్చిన పుణ్యమైనా పాలకులకు దక్కుతుంది!

# తాగు, సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి ఉత్తమ్ సహకారంతో లిఫ్ట్ పునరుద్ధరణ పనులు**

**- గుండె బోయిన గూడెం. లిఫ్ట్ పనులను పరిశీలించిన నాయకులు**

**- ఎత్తిపోతలతో చివరి ఆయకట్టకు సాగు నీరు**

**- కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతుల కల సహకారం కానుంది**

**- ఎంపీపీ గోపాల్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షులు యన్వి సుబ్బారావు**





పాలకవీడు, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): మండలంలో కృష్ణా నదిపై గుండెబోయిన గూడెం వద్ద రూ.118.70 కోట్ల అంచనాతో నిర్మాణం చేపడుతున్న ఎత్తిపోతల పథకం పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పరిశీలించారు. జాన్ పహాడ్ మేజర్ చివరి భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు గత కొంతకాలంగా నిలిచిపోయాయి. ఈ పథకం పూర్తయితే తాగు, సాగునీరు అంది ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయని, స్థానిక నాయకులు, రైతుల విజ్ఞప్తితో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, గుండెబోయిన గూడెం వద్ద ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పథకం యొక్క ఉద్దేశాన్ని అంచనా విలువను డిఈ వారికి వివరించారు పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రదేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని తీసుకొచ్చి స్థానిక రైతులతో కలిసి చర్చించి మరికొన్ని గ్రామాలకు ఈ పథకం చేకూరేలా మంత్రిని కలిసి చర్చిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కష్టాలు రానివ్వం

**- జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**

జవహర్ నగర్, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి కష్టాలు రానివ్వమని, ప్రజలు నీటిని వృథాగా వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్లోని పలు కాలనీలలో కమిషనర్ సోమవారం పర్యటించి నీటి ఎద్దడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి రాకుండ ముందస్తు చర్యలు తీసుకుంటామని, నీటి సమస్య తీవ్రంగా ఉంటే ప్రత్యామ్నయ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వృథా నీటికి తగ్గించి నీటి ఎద్దడి లేని నగరంలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రోడ్లపై నీరు కనిపించిందంటే జరిమానా విధిస్తామని తెలిపారు. ఆనంతరం నీటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని సైట్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్నికల విధుల్లో ఆలసత్వం ప్రదర్శించరాదు**

ఎన్నికల విధుల్లో బీఎల్వోలు అలసత్వం ప్రదర్శించరాదని. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ తాజ్మోహన్రెడ్డి అధ్యక్షతన బీఎల్వోలకు



వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, వృద్ధులు ముందస్తుగానే ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బీఎల్ వోలు దివ్యాంగులు, వృద్ధులకు అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది. బీఆఎల్వోలు పాల్గొన్నారు.

# పెబ్బేరు వ్యవసాయ గోదాంలో చెలరేగిన మంటలు



పెబ్బేరు, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ గోదాంలో మంటలు చెలరేగుతున్నాయి. దాదాపుగా ఐదు గంటల ప్రాంతంలో గోదాంలో మంటలు చెలరేగి పొగలు వస్తున్న విషయాన్ని గుర్తించిన అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున మంటలు చెలరేగుతున్న విషయాన్ని గుర్తించారు. వెంటనే సంబంధిత ఫైర్ స్టేషన్ కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇంకా అదుపులోకి రాలేదు. గోదాములో దాదాపుగా 10 కోట్ల రూపాయలు



విలువచేసే వరి ధాన్యం, గన్ని బ్యాగులు ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా..! ఇతర ఏవైనా కారణాలు ఉన్నాయా అన్న విషయం తెలియాల్సి ఉంది.

# రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**




నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి వామపక్ష లౌకిక శక్తుల్ని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి.వెంకట్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, ప్రజలను చైతన్యం చేయడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటి నుండి జూన్ 1 వరకు సభలు, సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఒకే దేశం, ఒకే నాయకుడు, ఒకే పార్టీ అనే నినాదంతో హిట్లర్ విధానాలను మోడీ అమలు చేస్తున్నారని అన్నారు. వామపక్షాల మద్దతుతో 2005లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు 4% కేటాయిస్తే దీనిని ఇప్పుడు మోడీ ప్రభుత్వం 1.5% కు తగ్గించడం యంత్రాలతో పనులు చేయించడం ద్వారా పనులు లేక గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు తమ ప్రాంతాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నరని తెలిపారు.

నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కల ప్రకారం దేశంలో రైతులు 5800 మంది ఆత్మహత్య చేసుకుంటే, వ్యవసాయ కార్మికులు 5970 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, నరేంద్ర మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తేస్తారని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లుగా రోజుకు 600 రూపాయల కూలి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని సూచించారు. మతం, కులం, జాతుల పేరుతో దేశంలోని ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ, రాముని పేరుతో రాజకీయం చేస్తూ బిజెపి నాయకులు బరితెగించి రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారని అన్నారు. బిజెపిని ఓడించడానికి వామపక్ష పార్టీలు పోటీలో లేని దగ్గర కాంగ్రెస్ పార్టీ కి మద్దతిస్తామని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ లను జైలులో పెట్టడం, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు మీద కేసు పెట్టడం దారుణం అని అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐ ఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు మా సంఘం మద్దతు ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, కార్యదర్శి నారీ ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రవి నాయక్, సరోజన, జిల్లా నాయకులు చింతపల్లి లూర్దు మారయ్య, బొడ్డు బాల సైదులు, కల్లూరి కుమారస్వామి, అలివేలు, దండు నాగరాజు, హనుమంతు, ఆంజనేయులు, అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన బిఎల్ఏ శిక్షణా శిబిరం



అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): అచ్చంపేటలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్లు మీటింగ్ లో యుద్ధానికి మేము మళ్ళి సిద్ధం అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాయకత్వంలో పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి ను బారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పిన బూత్ లెవెల్ ఏజెంట్లు అచ్చంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు తీసుకోవడానికి ఆలోచన చేస్తున్న టైంలో 50 వేలకు పైగా అచ్చంపేట నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు చేసి డాక్టర్ వంశీకృష్ణ బలాన్ని ఢిల్లీ స్థాయికి తెలియజేసిన వంశీకృష్ణ సైన్యం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాలతో గ్రామ మరియు పట్టణంల లో చాప కింద నీరులా పోయి 50వేల మెజార్టీకి బిఎల్ఏ లు ప్రధాన కారణం నేటి పార్లమెంటు ఎన్నికల్లో అంతకు పైఇంత కష్టపడి భారీ మెజార్టీ తో గెలిపిస్తామని యుద్ధానికి మేము సిద్ధమని తెలిపారు.

# బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యునీగా ఆకుల సైదులు




తుర్కపల్లి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): తుర్కపల్లి గ్రామానికి చెందిన ఆకుల సైదులు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ జిల్లా కార్యాలయంలో యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆకుల సైదులు మాట్లాడుతు పార్టీ పటిష్ట కోసం రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగ పనిచేస్తానని, నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు యట పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఊట్కూరి అశోక్, ఆలేరు అసంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్షులు శత్రు నాయక్, ధన్యవాదాలు తెలియజేశారు.

# కిసాన్ సెల్ కమిటీ ఎన్నిక



ఆత్మకూర్, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, బాలకృష్ణపూర్ గ్రామంలో సోమవారం రోజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మండల నాయకులు గ్రామ ప్రెసిడెంట్ గంగ నాయక్ ఆధ్వర్యంలో కిసాన్ సెల్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కావున ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు జంగం వెంకటేష్, శివుడు నాయక్, ఉపాధ్యక్షులు ఎండి జాంగిర్, ప్రధాన కార్యదర్శి మొబైల్ కాజా, డీకే శివ నాయక్, కోశాధికారి డి.రవి కుమార్, కార్యదర్శి సభ్యులు ఎండి పెద్ద చాంద్ పాషా, మొబైల్ బషీర్, కుమ్మరి శ్రీనివాసులు, ఎరుకలి నరసింహా, మన్యం నాయక్, హరిజన్ తిరుపతి, మరియు బాలాకిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదిపరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థికి నవోదయ సీటు



మోటకొండూరు, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గండికోట యశ్వంత్ 2024 -25 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తిలో సీటు పొందారు. ఈ సందర్భంగా మోటకొండూరు సెయింట్ పీటర్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మీసాల రాజయ్య కరెస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్ మాట్లాడుతూ మోటకొండూరు మండలంలో గత 19 సంవత్సరాల క్రితం స్థాపించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత సెయింట్ పీటర్స్ పాఠశాల అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో మరేందరో విద్యార్థులను మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మీసాల రాజయ్య, కరస్పాండెంట్ కానుకంట్ల రవీందర్, మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వాలి



ఆత్మకూర్, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు గ్రామంలో ఉపాధి కూలీలతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మండల అధ్యక్షులు శంకర్ లు మాట్లాడుతూ మార్చ్, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ అమలుపరచాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా టెంట్ సౌకర్యం మంచినీటి వసతి. ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. పనిచేసి ఆరువారాలవుతున్న కూలీలకు కూలి డబ్బులు రావడంలేదని కూలీలు ఆవేదన వెలిబుచ్చారు. చేసిన పనికి వారం వారం పేస్లిప్పులు తప్పనిసరిగా కూలీలకు అధికారులు అందజేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి పనులు చేసినప్పటికీ కూలీలు రాకపోవడంతో ఉపాధి పనుల పట్ల కూలీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు కావున వెంటనే బకాయిలన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.12,000/- అందిస్తామన్న హామీని అమలు పరచాలని కోరారు జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుర్రల అంజి, రాజేశ్వర్ రెడ్డి, చిన్న నాగన్న, పద్మ అనంతమ్మ,నర్సింహా రెడ్డి,నూర్ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# 17 నెలల నుండి జీతాలు లేవు

## - అయిన పని చేస్తున్న హాస్టల్ వంట సిబ్బంది






అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహం నందు కోడెల సైదమ్మ అనే మహిళ గత రెండు సంవత్సరాల నుండి రిత్విక్ మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ ద్వారా వంట కూలిగా విధులు నిర్వహిస్తూ 24 నెలల జీవితంలో కేవలం 7 నెలల జీతం మాత్రమే తీసుకోని మిగిలిన 17 నెలల జీతం ఇప్పటి వరకు ఇవ్వకుండా హాస్టల్లో చాకిరి చేయిస్తున్నారు. ఒక నిరుపేద కుటుంబరాలు తన జీతంపైనే కుటుంబం ఆధారపడి ఉంది జీతం అందక కుటుంబం పోషణ ఇబ్బందికరంగా ఉందని అధికారులకు మొరపెట్టుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

## - లేదంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు
## - పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా కేంద్రంలో గల ఎస్వీ హోటల్లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ బకాయిలు 7200 కోట్లు విడుదల చేయాలనీ లేనియెడల కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు అన్నారు. బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ 100 రోజుల్లోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడు మీద ఉన్నప్పుడు ఓ మల్లన్న ఒడ్డు దిగాక బోడి మల్లన్న అన్నట్లుగా ఉన్నది ఈ ప్రభుత్వ పరిస్థితి 100రోజుల్లో రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ విగ్రహాలు వచ్చినాయి గాని విద్యార్థుల సమస్యలు తీరలేదు లోక్సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బిజెపి 6, బిఆర్ఎస్ 4, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 2 టికెట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. అన్ని పార్టీలు బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు బీసీ కార్పొరేషన్లను 56కు పెంచాలన్నారు. తక్షణమే ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్ విద్యార్థుల సమస్యలు మరియు అన్ని రంగాల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేకుంటే లోక్సభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాసాల యాదయ్య గౌడ్, నల్లమాసం నాదం, ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు పరధిన్, మనోజ్, మురళి, యూసన్, హాయ్ కిరణ్, మల్లేష్, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి పుట్టినరోజు సందర్భంగా చదువుకునే పాఠశాల కి బహుమతులు అందజేత



రామన్నపేట, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): ప్రాథమిక పాఠశాల, ఎన్నారం నందు రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు ఏనుగు రామిరెడ్డి - రేవతి దంపతులు పాఠశాలకు బీరువా బహుకరణకై 15 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పల్సం బిక్షం , కూసుకుంట్ల బిక్షం రెడ్డి, మూసోజు మహేశ్వర చారి, కక్కిరేణి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరందరూ ఆదిత్య రెడ్డి ని ఆశీర్వదించి, రామిరెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులలో తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా దాతృత్వ సంస్కృతి అలవాటు కావాలని అన్నారు. ఇలాంటి సంస్కృతి ఈ ఎన్నారం గ్రామంలో ఇప్పటికే ప్రారంభమైందని, అది మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఏనుగు రామ్ రెడ్డి గ్రామంలో ఎంతోమందికి ఆదర్శ ప్రాయలుగా నిలిచారని కొనియాడారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - శాంతి భద్రతల పరిరక్షణ పకడ్బందీగా అమలు
## - జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ జిల్లా ఎస్పి రక్షిత కె.మూర్తి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి మొత్తం 04 ఫిర్యాదులు రాగ, అందులో పరస్పర గొడవలు 0, భూ తగాదా ఫిర్యాదులు 03, వచ్చినట్లు తెలియజేశారు.

# పని చేసే వారికే ప్రజల ఆదరణ

## - పలుసా శంకర్ గౌడ్ జిల్లా సాహితీ కళ వేదిక అధ్యక్షుడు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): చిత్త శుద్ధితో పని చేసే వారిని ప్రజలు గొప్పగా ఆదరిస్తారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. విద్యుత్ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా ఎఎఇ గా పని చేసి ఆదివారం పదవీ విరమణ చేసిన సరెడ్డి కొండారెడ్డిని సాహితీ కళా వేదిక ప్రతినిధులు సోమవారం వనపర్తిలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యోగ విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ తమ సేవలను ప్రజా బాహుళ్యానికి చేరువ చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని, వారి పనితీరు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. అలా కొండారెడ్డి తమ 32ఏళ్ల ఉద్యోగ జీవితంలో నీతి నిజాయితీతో పనిచేసిన అధికారి అని శంకర్ గౌడ్ కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో కళా వేదిక సభ్యులు బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఎస్.చంద్రం, గణేశ్ కుమార్, మద్దిలేటి, మహిపాల్ రెడ్డి, గణేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో పెబ్బేరు మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ



పెబ్బేరు, ఏప్రిల్ 01(తీన్మార్ న్యూస్): హైదరాబాద్, భారతీయ విద్యా భవన్ లో ఆదివారం రాత్రి జరిగిన ఈ అభ్యాస్ 10వ అవార్డుల ప్రధానోత్సవంలో పెబ్బేరు మాస్టర్ మైండ్స్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన మాథ్స్, సైన్స్, రీజనింగ్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో ఒకటవ, రెండవ, మూడవ ర్యాంకులను వివిధ విభాగాలలో కైవసం చేసుకున్నారు. ఇట్టి విద్యార్థులను ఇస్రో, బెంగళూరు చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్1 మిషన్లలో భాగమైన సీనియర్ సైంటిస్టులు హరినాథ్,రవి కుమార్ పాల్గొని విద్యార్థులను మోమెంటులతో సత్కరించి అభినందించారు. ఇంతటి ఈ ఘనవిజయాలకు కారణమైన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయుల కు మరియు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## : మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాలు అధిక శాతంలో పడకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. బీఅర్ఎస్, బీజేపీ ప్రభుత్వం మాటల వరకే పరిమి తం తప్పా ఆచరణలో పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం. ఆ తర్వాతే ఎన్నికలకు పోతామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీ సీట్లు గెలవడం కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎంపీ టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాని సింగ్ తదితరులు ఉన్నారు.

# కరువు పేరుతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

## - రైతులను ఆదుకుంటాం, అధైర్య పడవద్దు
## - కాంగ్రెస్ కరువుతెచ్చిందనడం విడ్డూరంగా ఉంది
## - ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



కోహెడ: ప్రకృతి వైపరిత్యాన్ని గుర్తించకుండా కరువు పేరుతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మిగార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పదవులు వచ్చే విధంగా చూస్తామన్నారు. అలాగే కార్యకర్తలు సమన్వయంతో మెదిలి పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. వేసవికి ముందే భూగర్భ జలమట్టం పడిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ అనడాన్ని ఆయన తప్పు పట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న దుష్ప్రచారాన్ని గ్రామాల్లో ఖండిరచాలన్నారు. మీరు ఓట్లు వేస్తే మంత్రిని అయ్యానని, నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవచేస్తానన్నారు. గ్యారెంటీ స్కీములపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గానికి ఆయన ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్నికల్లో ప్రధాని మోడీ ఫోటో కాకుండా రాముడి ఫోటో పెట్టుకుని ఓట్లు అడిగే పరిస్థితి వచ్చిందని ఏద్దేవా చేశారు. నియోజకవర్గానికి సాగునీరు, త్రాగునీరు అందేవిధంగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఇంకా కల్లాలకే ధాన్యం రాలేదు, కల్లాల దగ్గర పండుకుంటా అని ఎంపీ బండి సంజయ్ అంటున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చెసేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని, ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పబ్బం గడుపుతున్నాయన్నారు. భూ తగాదాలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేలవాలయం, నవగ్రహ ధ్వజ శిఖర యంత్రం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్‌లు దొమ్మాట జగన్‌రెడ్డి, గౌరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు వేల్పుల వెంకటస్వామి, బండెల బాలకిషన్, బోయిని జయరాజ్, దూలం శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, రాచూరి శ్రీనివాస్, రాజిరెడ్డి, గూడ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైట్లను భారీగా తగ్గించిన విస్తారా.. ఎందుకంటే..?




ఢిల్లీ: ఫైలట్లు, సిబ్బంది కొరత సహా ఇతర కారణాల వల్ల విమానాలను తగ్గిస్తున్నామని విస్తారా ఎయిర్ లైన్స్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది. గత కొన్నిరోజులుగా విమానాల ఆలస్యానికి గల కారణం ఇదేనని కంపెనీ ప్రతినిధి ఒకరు వివరించారు. కొన్ని దేశీయ మార్గాలలో ఎక్కువ మంది ప్రయాణికులను గమ్యస్థానం చేర్చేందుకు బోయింగ్ 787 లాంటి పెద్ద విమానాల ద్వారా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. విస్తారా సంస్థకు చెందిన కొందరు పైలట్లు అనారోగ్యానికి గురయ్యారని స్థానిక మీడియా రిపోర్ట్ చేసింది. ఇదే కారణం కాదని, నిర్వహణ భారం కారణం ఒకటి అని తెలుస్తోంది. టాటాకు సంస్థకు చెందిన ఎయిర్ ఇండియాలో విస్తారా సంస్థ త్వరలో విలీనం కానుంది. ఈ క్రమంలో గత నెల రోజుల నుంచి విస్తారా విమానయాన సంస్థ ఇబ్బందులను ఎదుర్కొంటుంది.

# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- టీయూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు**



మల్హర్ రావు: తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టియూఎఫ్ ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ పునర్నిర్మాణం పై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో సిద్దిపేట అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించి మాట్లాడారు. గత ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా ఉద్యమకారులకి 250 గజాల స్థలం హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులని గుర్తించడం కోసం ఒక కమిటి ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులకు ఉచిత బస్పాస్, ట్రైన్ పాస్, ఆరోగ్య కార్డును, పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యాప్తంగా అన్ని రంగాలలో సీమాంధ్ర కార్పొరేట్ వర్గాల ఆధిపత్యాన్ని తగ్గించాలని ప్రతీ పేద కుటుంబానికి ఉచిత, విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే గల్ఫ్ కార్మికులకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి అసైన్డ్ భూములన్నింటికి పట్టాలిచ్చి సర్వహక్కులు కల్పించాలని సీమాంధ్ర కార్పొరేట్ వర్గాలు ఆక్రమించిన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలన్నారు. రైతు బంధు 5 ఎకరాలవరకే పరిమితం చేసి రైతులు పండించిన పంటలకి గిట్టుబాటు ధరలు కల్పించాలి. తెలంగాణలో మూసివేసిన పరిశ్రమలన్నింటిని పునరుద్ధరించాలన్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రతీ ఒక్క కులానికి బడ్జెట్లో వాటాకేటాయించాలి. పైసలో భాగం, పాలనలో భాగం కల్పించాలని,ఆర్ఎంపి, పిఎంపిలవృత్తి పరిరక్షణ కోసం ఒక కమిటి వేసి మెడికల్ కౌన్సిల్ నిబంధనలమేరకు ట్రైనింగ్ కల్పించి ప్రాథమిక వైద్య సేవకులుగా గుర్తించాలని తెలంగాణ ప్రాంత జర్నలిస్టులకి జర్నలిస్టు కాలనీలు ఏర్పాటు చేసి స్వంతంగా మీడియా రంగంలో ప్రవేశించడానికి వడ్డీలేని ఋణాలు ప్రోత్సాహకాలు కల్పించాలని అలాగే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వంతో అందరూ జీవించేలాగా ప్రభుత్వాలు ప్రయత్నించాలన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి తెలంగాణ ఉద్యమకారులందరు తెలంగాణ పునర్నిర్మాణం కోసం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మ గౌరవం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ పునర్నిర్మాణంపై జిల్లా వ్యాప్తంగా విస్తతంగా ప్రతీ మండలంలో కార్యక్రమాల్ని ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజన్న యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మల్హర్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు సభాపత్ నాగరాజు నాయక్, మండల మహిళ అధ్యక్షురాలు బండారి యశోద, ఉద్యమ కారులు బడితెల వెంకటస్వామి పాల్గొన్నారు.

# కూలీలు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలి..

**- మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్**



మల్హర్ రావు: కూలీలు ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవాలని మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన కల్పించారు.

గ్రామపంచాయతీ పరిధిలోని మల్లారం, దబ్బగట్టు గ్రామాల పరిధిలో ఉపాధి కూలీలందరికీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 రోజుల పాటు ఉపాధిహామీ కూలి పనులు ప్రతి ఒక్కరికి నూతనంగా లభించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం, ఎప్రిల్ 1వ తేదీ నుంచి కూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుండి రూ.300 వరకు అనగా రూ.28 పెరగడం జరిగిందన్నారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొనీ,ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉపాధిహామీ కూలి పనులకు వెళ్లాలని కూలీలకు కార్యదర్శి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ప్రకాష్ రావు, మేకల రాజయ్య, నేరేడు కోమ్మ రాజేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, గ్రామపంచాయతీ సిబ్బంది,అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

**- చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పెంచిన పోలీసులు**

**- 24 గంటల పాటు నిరంతర గస్తీ**




తాడ్వాయి : ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. తాడ్వాయి ఏజెన్సీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మండలంలోని వాహనాలు తనిఖీలను పోలీసులు మరింత ముమ్మరం చేశారు. జిల్లా సరిహద్దు గ్రామాలైన బీరెల్లి, రంగాపూర్, కాటాపూర్, గంగారం గ్రామాల్లో సోమవారం నిఘా ఏర్పాటు చేసి ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో తనికి చేసి, వివరాలు తెలుసుకొని పంపిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట**

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకొంటుంది.**

**- తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు**

మల్హర్ రావు: ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ రాజకీయం చేయడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు మండిపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుద్దిళ్ల మాట్లాడారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతులను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని,మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదాని ప్రశ్నించారు.రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు.200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తున్నామని, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదన్నారు.ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు.ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఇప్పటికే రూ.35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశామని,రూ.500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నమని, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షల రూపాయలకు పెంచామన్నారు.పెద్దపెల్లి జిల్లాలో రూ.15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారన్నారు.ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామని, ఐదు సంవత్సరాలలోపు ప్రతిపాక రిజర్వాయర్ను పూర్తి చేస్తామన్నారు.ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు.మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని, కానీ బారాస పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యే లు విజయ రమణారావు, ఠాకూర్ మక్కాన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు హాఫ్ టికెట్..!



తెలంగాణలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ ల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది.

దీంతో మహిళలు బస్సుల్లో భారీగా ప్రయాణం చేస్తున్నారు. ఉచిత బస్ పథకాన్ని ప్రభుత్వం సదుద్దేశంతో ప్రవేశపెట్టింది. అయితే చాలా మంది మహిళలు అవసరం ఉన్నా లేకున్నా.. బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్ల బస్సుల్లో ఎక్కి ఎక్కడపడితే అక్కడ ఆపుతున్నారు.

దీంతో పనులపై ఊరు వెళ్లే వారికి ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరగడం లేదు. జగిత్యాలకు చెందిన ఓ మహిళ తన కుమార్తెకు పాలు ఇవ్వడానికి వారానికి ఒకసారి జగిత్యాల నుంచి హైదరాబాద్ వెళ్తున్నారట. సాధారణంగా ఈ రూటులో బస్సు టికెట్ రూ.300 పై చిలుకు ఉంటుంది. ఆమె రూ.100 పాలు ఇవ్వడానికి రూ.300 టికెట్ పై ఉచిత ప్రయాణం చేస్తుందని స్థానికంగా చర్చించుకుంటున్నారు. మరో ఘటనలో ఓ మహిళ చీపురు కోసం బస్సు ఎక్కి మరో ఊరు వెళ్లి చీపురు కొనుగోలు చేసినట్లు చెప్పుకుంటున్నారు.

ఇలా చిన్న చిన్న పనులకు కూడా ఆర్టీసీ బస్సులు ఎక్కడంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ ఎక్స్ ప్రెస్ లో ఎక్కడానికి గుండ్లపల్లి స్టేజీ వద్ద ఓ వ్యక్తి బస్ ఆపాడు. అప్పుడు కండక్టర్ సీట్ లేదు.. సికింద్రబాద్ వరకు నిల్చోవాలనుకుంటే రావొచ్చని అన్నాడు. చేసేది ఏమి లేక ఆ వ్యక్తి జేబీఎస్ వరకు నిల్చోని బస్సులో ప్రయాణం చేశాడు. ఇలా చాలా మంది బస్సుల్లో సీట్ల దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వ మహిళ ఉద్యోగులు కూడా వాడుకుంటున్నారు. ఓ మహిళ ఉద్యోగి రోజూ విధులకు కారులో వచ్చేది. కానీ ఉచిత బస్సు ఉంది కాదా అని ఆమె బస్సులోనే వస్తున్నారు. ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లు కూడా ఉపాధి కోల్పోతున్నారు. ఈ ఉచిత పథకం వల్ల ప్రభుత్వం నష్టపోవడమే కాకుండా సాధారణ ప్రయాణికులు కూడా ఇబ్బంది పడుతున్నారు. అందుకే మహారాష్ట్రలో ఉన్నట్లుగా మహిళలకు హాఫ్ టికెట్ ఉండాలని పలువురు కోరుతున్నారు.

దీంతో మహిళలు అనవసరంగా బస్సుల్లో ప్రయాణం చేయలేరని చెబుతున్నారు. అయితే దీనిపై ఆర్టీసీ కానీ.. ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాతా దీనిపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

# బాణాసంచా గోదాములో భారీ పేలుడు..
## శిథిలాల కింద పలువురు



ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇస్లాంగర్ పట్టణంలోని బాణాసంచా గోదాములో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ ఇల్లు చెల్లాచెదురైంది.

ఘటన జరిగిన సమయంలో ఇంట్లో భర్త, భార్య, ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు ఉన్నారు.

వారంతా శిథిలాల కింద కూరుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు రెస్క్యూ టీమ్ సహాయంతో అక్కడికి చేరుకుని శిథిలాల నుంచి భర్త, బిడ్డను సురక్షితంగా బయటకు తీయగా, భార్య, చిన్నారి సహా ముగ్గురు వ్యక్తులు శిథిలాల కిందే చిక్కుకుపోయారు. అయితే.. వారిని రక్షించేందుకు శరవేగంగా సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇస్లాంనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొహాలీ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. పట్టణానికి చెందిన అక్తర్ తన ఇంటి మొదటి అంతస్తులో పటాకుల గోదాం పెట్టాడు. కుటుంబం మొత్తం రెండో అంతస్తులో ఉంటున్నారు.

సోమవారం మధ్యాహ్నం పటాకుల గోదాములో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో.. రెండంతస్తుల ఇల్లు కూలిపోయింది. పేలుడు శబ్దం విన్న చుట్టుపక్కల వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందు కున్న పోలీసులు అక్కడికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్‌ను పిలిపించారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ ప్రారంభించిన తర్వాత, అక్తర్ మరియు అతని పిల్లలలో ఒకరిని సురక్షితంగా బయటకు తీశారు. అతని భార్య మరియు ఒక బిడ్డతో సహా ముగ్గురు వ్యక్తులు ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నిస్తోంది.

# పోడు భూములపై గిరిజనుల మధ్య ఘర్షణ

**- అడ్డుకోబోయిన పోలీసులపై రెండు గ్రూపులు దాడి**

**- సీఐ కిరణ్‌ను వెంటాడి మరీ చొక్కావిప్పి..**

**- పిడిగుద్దులతో దాడికి పాల్పడిన గిరిజనులు**

**- 40 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చంద్రాయపాలెంలో ఘటన**



సత్తుపల్లి: పోడు భూముల విషయమై రెండు గిరిజన గ్రూపుల మధ్య జరుగుతున్న ఘర్షణను అడ్డుకోబోయిన పోలీసులను ఆ రెండు గ్రూపులు కలిసి మూకుమ్మడిగా దాడిచేసి గాయపర్చిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చంద్రాయపాలెంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. చంద్రాయపాలెంలో వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్), అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉన్న భూమి విషయమై చంద్రాయపాలెం, బుగ్గపాడు గిరిజనుల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సదరు భూమిలో మొక్కలు నాటేందుకు ఇటీవల అటవీశాఖ మొద్దులు తీసి శుభ్రం చేశారు. ఈ క్రమంలో బుగ్గపాడు, నాగుపల్లి గ్రామాలకు చెందిన కొందరు గిరిజనులు ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు తెలిసింది. వారి ప్రయత్నాలను చంద్రాయపాలెం గిరిజనులు, అటవీ సిబ్బంది అడ్డుకున్నారు. రెండు రోజుల క్రితం ఆ రెండు గ్రూపుల మధ్య ఘర్షణ కూడా నెలకొంది. ఈ ఘర్షణ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు బుగ్గపాడు గిరిజనులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ టి.కిరణ్ బుగ్గపాడు గిరిజనులను పిలిపించి మాట్లాడారు. భూమి ఎవరికి చెందుతుందో రెవెన్యూ అధికారులతో విచారణ చేయించి సమస్యను పరిష్కరిస్తామని, గొడవలు పడొద్దని, భూమి పైకి వెళ్లొద్దని నచ్చజెప్పి వాళ్లని పంపించేశారు.

మళ్లీ రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

చంద్రాయపాలెంలో రెండు గ్రూపుల మధ్య ఆదివారం మళ్లీ ఘర్షణ చెలరేగింది. బుగ్గపాడు గిరిజనులతో పక్క గ్రామమైన నాగుపల్లికి చెందిన కొందరు తోడయ్యారు. వీళ్లంతా కలిసి చంద్రాయపాలెం వెళ్లి అక్కడి గిరిజనులపై ఘర్షణకు దిగారు. గిరిజనుల మధ్య ఘర్షణ జరుగుతున్న విషయం 100 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న సీఐ టి.కిరణ్ సిబ్బందితో ఘర్షణ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. ఘర్షణను నివారించేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా ఘర్షణ పడుతున్న రెండు గ్రూపులు పోలీసులపై తిరగబడ్డారు. సీఐ కిరణ్ అక్కడికి వెళ్లిన వెంటనే ఒకరిపై చేయి చేసుకున్నారు. ఇది చూసిన రెండు గ్రూపులకు చెందిన గిరిజనులంతా ఏకమై సీఐపై దాడికి దిగినట్టు తెలుస్తోంది.

# వినిమయ, విషప్రచారాన్ని అడ్డుకోవాలి

**- పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, కట్టా నర్సింహ**




భువనగిరి: సమాజంలో వస్తున్న వినిమయ, విషప్రచారాన్ని అడ్డుకోవాలని, అందుకోసం నేటి సమాజానికి అవసరమయ్యే కళలు, సంస్కృతిని అందించాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, కట్టా నర్సింహ తెలిపారు. ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సమావేశం, రెండ్రోజుల శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో చరిత్రను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయ న్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం లేకుండా తెలంగాణ ప్రజలు విముక్తి కాలేరన్నారు. దేశంలో, రాష్ట్రంలో కుల, మత, ప్రాంతీయ, మూఢవిశ్వాసాలను పెంచుతూ ప్రజల్లో విద్వేషాలను బీజేపీ సృష్టిస్తున్నదని తెలిపారు. తద్వారా రాజకీయ లబ్ది పొందడానికి కృషి చేస్తున్నారని, అలాంటి వారిని తిప్పి కొట్టాలన్నారు. భారతీయులందరూ ఒకటేనని చాటి చెప్పే కళారూపాలు, పాటలు, నృత్యాలను తయారు చేయాలన్నారు. వాటిని సోషల్ మీడియాలో అధునాతన పద్ధతిలో ప్రజలకు అందే విధంగా పెట్టాలని తెలిపారు. నేటి యువత మత్తు పదార్థాల వైపు పయనించే విధంగా కుట్రలు జరుగుతున్నాయ న్నారు. వాటిని తిప్పి కొట్టడానికి మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, ఆర్థిక, విలువలు ఎలా పోతాయో వివరించాలన్నారు. కవులు, కళాకారులు నూతనంగా రచించిన పాటలు పాడారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వార్ గోవర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి ముత్యాలు, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రహదారి నిర్మాణం చేసుకుంటున్న రైతులు



గోవిందరావుపేట: మండలంలోని బుస్సా పూర్ గ్రామంలో గిద్దె కుంట పారకం 200 ఎకరాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో సోమవారం రైతులు సమావేశమై స్వచ్ఛందంగా రహదారి నిర్మాణానికి స్థలాన్ని రైతులు ఇస్తామని ముందుకు రాగా రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. బుస్సాపూర్ గ్రామంలోని గిద్దె కుంట పారకం గల సుమారు 200 ఎకరాల పంట పొలాలకు సరియైన దారి లేక ఇబ్బంది పడుతున్నటువంటి రైతులు దారి కోసం కొందరు రైతులు భూ దానం చేయుటకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని ఇతర ప్రాంతాల రహదారి నిర్మాణం కోసం స్ఫూర్తిగా నిలిచారని గ్రామస్తులు అన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోగా వెంటనే అధికారులు స్పందించి వందరోజుల పనిలో భాగంగా 1100 మీటర్ల దారికి గాను తొమ్మిది లక్షల 47 వేల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రహదారి నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు.. రాబోయే 5 రోజులు మరింత పెరుగనున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. సూర్యుడి ప్రతాపంతో ఉదయం నుంచే ఉక్కపోత మొదలవుతున్నది. పొద్దున 9 గంటలకే భానుడు భగభమంటున్నాడు. రాబోయే 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొంది. శనివారం నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరో రెండు రోజుల్లో ఉష్ణో గ్రతలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలుగా రామగిరి లావణ్య



రామగిరి: పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా డిసిసి ఉపాధ్యక్షురాలిగా రామగిరి లావణ్య నియమితులు అయ్యారు. పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మహిళ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య–నాగరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలుగా, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత రామగిరి లావణ్యను ఉపాధ్యక్షురాలిగా నియమించగా, శని వారం గాంధీభవన్ లో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతు ల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రామగిరి లావణ్య మాట్లాడుతూ..

ఇన్ని రోజులు ప్రజాసేవలో ఉన్న తన సేవలు గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు ఈ కీలక బాధ్యతను అప్పగించి నందుకు తన వంతు బాధ్యతను నియమ నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించిన ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు,పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణా రావుకు, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కు, పెద్దపల్లి డిసిసి జిల్లా మహిళా ప్రెసిడెంట్ కొలిపాక సుజాతకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం

## 'ఎస్టీయూ' చేసిన ఉద్యమాలే సాక్ష్యం : మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి




హైదరాబాద్: ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తున్న సంఘం ఎస్టీయూ అని మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి అన్నారు. 77 ఏండ్లుగా గుర్తింపు కలిగిన ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో సేవలందిస్తున్నదని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని కాచిగూడలో ఉన్న ఎస్టీయూ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయి కార్యకర్తల శిక్షణాశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ మెరుగైన పీఆర్సీ, పెన్షన్, గ్రాట్యూటీ, నోషనల్ ఇంక్రిమెంట్లు వంటి అనేక సౌకర్యాలను సాధించిన ఘనత ఎస్టీయూకు దక్కుతుందన్నారు. అనంతరం సంఘాలు, ఉద్యమాలు ఆవశ్యకత అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఏకైక మార్గమని అన్నారు. బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను విద్యాసంవత్సరం చివరి రోజున విడుదలకు ఉత్తర్వులివ్వాలని కోరారు. పదోన్నతులు, టెట్ ఉత్తీర్ణతపై ఉపాధ్యాయుల్లో సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతులకు అవాంతరాలను తొలగించాలని కోరారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేసి, మెరుగైన పీఆర్సీని ప్రకటించాలని సూచించారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోగా విద్యావాలంటీర్లను, సర్వీసు పర్సన్లను నియమించాలనీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర పూర్వ బాధ్యులు సి రమేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆవంచ సుధాకర్, రాష్ట్ర పూర్వ బాధ్యులు పున్న గణేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర బాధ్యులు కృష్ణారెడ్డి, గజేందర్, శ్రీధర్‌రావు, శీతల్ చౌహాన్‌తోపాటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్మూర్‌లో తెగిన నిజాంసాగర్ కాలువ కట్ట.. ఇండ్లలోకి చేరిన నీరు



ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిజాంసాగర్ కాలువ తెగిపోయింది. సోమవారం తెల్లవారుజామున పట్టణ కేంద్రంలో నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట తెగిపోయింది.

దీంతో కాలువను ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీలోకి నీరు వచ్చిచేరింది. మధ్యరాత్రి వేళ ఒక్కసారిగి నీరు ఇండ్లలోకి రావడంతో కాలనీవాసులు పరుగులు పెట్టారు. నీటి ప్రవాహానికి విద్యుత్ స్తంభాలు కింద పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే కాలువ తెగిపోవడానికి ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీటిని వదిలే సమయంలో.. నీటిపారుదల అధికారులు కాలువను శుభ్రం చేయాల్సి ఉంది. అయితే ఆర్మూర్ ప్రాంతంలోని అధికారులు అవేవీ పట్టించుకోలేదు. దీంతో ప్రధాన కాలువ మురికి కూపంలో తయారై చెత్తా చెదారంతో నిండిపోయింది. కాగా, ప్రజలకు తాగురు, రైతులకు సాగునీటి కోసం ప్రాజెక్టు అధికారులు కాలువలోకి నీటిని వదిలారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో కాలువ తెగిపోయిందని చెప్పారు.

# హైదరాబాద్ టూ అయోధ్యకు విమానం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల నుంచి అయోధ్యకు వెళ్లే రాముడి భక్తులకు కేంద్ర విమానయాన సంస్థ శుభవార్త తెలిపింది. హైదరాబాద్ నుంచి నేరుగా అయోధ్యకు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నుంచి అయోధ్యకు విమాన సర్వీసులు ప్రారంభించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఏప్రిల్ 2 నుంచి వారంలో మంగళ, బుధ, గురు, శనివారాల్లో విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని కిషన్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయంలో మంగళవారం ఉదయం 10.45 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.45 గంటలకు అయోధ్యకు చేరుకుంటుంది. అదే రోజు మధ్యాహ్నం 1.25 గంటలకు అయోధ్య నుంచి బయలుదేరి 3.25 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుంది. తెలుగు ప్రజల కోస విమాన సర్వీసుల సౌకర్యం కల్పించినందుకు సింధియాకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన ట్విట్టర్‌లో కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. హైదరాబాద్ నుంచి అయోధ్యకు బుక్ చేసుకున్న టికెట్‌ను ఆయన జత చేశారు.

# కృత్రిమ ఆకులతో హైడ్రోజన్.. టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్న ఐఐసీటీ హైదరాబాద్ పరిశోధకులు




హైదరాబాద్ సిటీబ్యూరో: తక్కువ ఖర్చుతో హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంపై హైదరాబాద్‌లోని ఐఐసీటీ పరిశోధకులు దృష్టి సారించారు. కృత్రిమ కిరణజన్య సంయోగ క్రియ (ఆర్టిఫీషియల్ ఫొటోసింథసిస్) ద్వారా కృత్రిమ ఆకులతో హైడ్రోజన్‌ను ఉత్పత్తికి నూతన టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నారు. కాడ్మియం సల్ఫైడ్, సెమీకండక్టర్లతో కూడిన ఈ ఆకులపై సూర్యరశ్మి పడిన వెంటనే కాడ్మియం ఉత్ప్రేరకంగా పనిచేసి రసాయనిక చర్య జరుగుతుందని, తద్వారా హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. చాలా తక్కువ ఖర్చుతో పారిశ్రామిక అవసరాలకు హైడ్రోజన్‌ను తయారు చేసుకోవచ్చని చెప్తున్నారు.

# పుస్తకాలు జీవిత గమనాన్ని మారుస్తాయి

**– చందాలు వేసుకొని గ్రంథాలయాలు, విద్యాలయాలు నిర్మించుకోవాలి**

**– ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**– సమాజం మారుతున్నా పుస్తకాల**

**– ప్రాధాన్యత మారదు : ప్రముఖ సాహితీవేత్త, కవి డా. కూరెళ్ళ విఠలాచార్య**

**– మునిపంపుల గ్రామంలో నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం**



రామన్నపేట: పుస్తకాలు జీవిత కమనాన్ని మారుస్తాయని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రం గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రముఖ సాహితీవేత్త, కవి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యతో కలిసి సుద్దాల అశోక్‌తేజ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అశోక్ తేజ ప్రసంగించారు. ఊరూరా గ్రామీణ గ్రంథాలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. చదువు సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే బలమైన ఆయుధమని, గ్రామీణ గ్రంథాలయాల ద్వారా అది సాధ్యమని తెలిపారు. గ్రామస్తులు చందాలు వేసుకుని గ్రంథాలయాలు నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. చందాలు వేసుకుని దేవాలయాలు నిర్మించినట్లే గ్రంథాలయాలు, విద్యాలయాలు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందలేరని, తద్వారా ఉద్యోగాలకు పోటీపడలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి గ్రంథాలయాలు.. పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. చిన్న వయస్సులో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ చివరిదాకా పుస్తకాలపై మక్కువ చూపారని గుర్తుచేశారు. అలాంటి విప్లవవీరుడు భగత్‌సింగ్ పేరుతో విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించడం నేటి తరానికి స్ఫూర్తిని నింపడమేనన్నారు. గ్రంథాలయాన్ని విద్యార్థి, యువత, ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ.. గ్రామీణ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. సమాజం మారుతున్నా పుస్తకాల ప్రాధాన్యత మాత్రం మారదని తెలిపారు. దాతల సహకారంతో మునిపంపుల గ్రామంలో సాంకేతిక జోడించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందించాల్సిన అంశమన్నారు.

కార్యక్రమంలో గ్రామ వాస్తవ్యులు ఏఎస్పీ మిర్యాల ప్రభాకర్, క్రెడాయి జాతీయ కార్యదర్శి గుమ్మి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్, ఎస్ఐ గంటెపాక నర్సింహ, మేక అశోక్‌రెడ్డి, జల్లెల పెంటయ్య, కల్లూరి మల్లేశం, ఇన్‌చార్జి ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీ గాదె పారిజాత, బొడ్డుపల్లి వెంకటేశం, గాదె శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు వసూళ్లకు పాల్పడ్డ నకిలీ విలేఖర్లు అరెస్టు..

**– చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**– సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

తంగళ్ళపల్లి: చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,డబ్బులు వసూళ్లకు పాల్పడ్డ నకిలీ విలేఖర్లను అరెస్టు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విలేకరులమని చెప్పి లారీని అడ్డగించి లారీ ఓనర్ ను భయపెట్టి రూ.20వేలు వసూలు చేసిన ఐదుగురు వ్యక్తులపైన తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చి 30న సాయంత్రం వేములవాడలోని వరలక్ష్మి రైస్ మిల్ నుండి 600 వడ్ల బస్తాలను తీసుకుని సిద్దిపేటకు వెళుతున్న లారీని జిల్లేల వరకు వెంబడించి, లారీని అడ్డగించి, డ్రైవర్ ద్వారా ఓనర్ వివరాలు తెలుసుకొని, ఓనర్ కు ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని లేనిచో సంబంధిత అధికారులకు చెప్పి వడ్లపై కేసు నమోదు చేపిస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. వేములవాడలో ఉన్న రైస్ మిల్లు యజమాని జిల్లెలకు రాగా అక్కడ ఉన్న ఐదుగురు నకిలీ విలేఖరులు పొన్నం చంద్రమౌళి,దూస రాజేందర్,చౌటపల్లి వెంకటేష్, అవునూరి ప్రశాంత్,నరేష్ లను కలవగా మేము విలేకరులము లారీ అక్రమంగా పోతుందని, మాకు డబ్బులు ఇవ్వాలని లేనిచో పై అధికారులకు చెప్తామని బెదిరించినట్లు తెలిపారు. వెంటనే యజమాని వద్ద నుండి రూ.20వేలు డిమాండ్ చేయడంతో సదర్ నకిలీ విలేకరులకు అందజేసినట్లు బాధితుడు వివరించినట్లు తెలిపారు. వెంటనే బాధితుడు తంగలపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపీఎస్ అధికారి రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరానికి పాల్పడిన వ్యక్తులు పరారిలో ఉండగా ఒక విలేకరి చంద్రమౌళిని అరెస్టు చేసి అతని వద్ద నుండి అక్రమంగా వసూలు చేసిన రూ.20 వేలు, ద్విచక్ర వాహనం తో పాటు సెల్ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరానికి పాల్పడిన చంద్రమౌళిని ఆదివారం రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.పరారీలో ఉన్న మిగిలిన నిందుతు లను కూడా అరెస్ట్ చేస్తామని ఆయన చెప్పారు.

ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తంగలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే వారి వివరాలను 87126 56370కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందిం చాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# దినదిన గండంగా వరి సాగు.. నీటి కోసం భగీరథ ప్రయత్నం

మంచిర్యాల: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్‌కు చెందిన రైతు తేజు నాయక్ నాలుగెకరాల్లో వరి సాగు చేశాడు.
కానీ ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది నీటికి లోటు వచ్చింది. ఈయన పొలానికి కొద్ది దూరంలో గుట్టల వెనుకున్న గోదావరి కొన్నేండ్లుగా నిండుకుండలా ప్రవహిస్తున్నది. కానీ ఈ ఏడాది కాళేశ్వరం జలాలు ఎత్తిపోసే అవకాశం లేకపోవడం, పైన ఉన్న కడెం ప్రాజెక్టు నుంచి నీరు రాకపోవడంతో గోదావరిలో నీటి శాతం తగ్గింది. దీంతో మండే వేసవిలోనూ నిండుగా ఉండే తేజునాయక్ బావి ఎండిపోయింది. నాలుగేండ్ల క్రితం బావి తవ్విస్తే బండరాయి పడిందని వదిలేశారు. అప్పటి నుంచి ఆ బొంద అలాగే ఉంటూ వస్తుంది.
కానీ గడిచిన నాలుగేండ్లలో అది ఎప్పుడూ ఎండిపోలేదు. ఈ సారి మాత్రం పక్కనున్న గోదావరిలో నీరు లేక బావి బొంద అడుగంటింది. దీంతో నాలుగెకరాల్లో వేసిన వరిని కాపాడుకునేందుకు తేజు నాయక్ భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు. బండరాయి ఉందని తెలిసినా బావిని జేసీబీతో తవ్విస్తున్నాడు. కొద్దిగా తవ్వగా వచ్చిన మురుగు నీటినే



వరికి వదులుతున్నాడు. ఇందుకోసం పొలం దగ్గరే ఎవరో ఒకరు నిత్యం కాపాలా ఉండాల్సి వస్తున్నదని, ఇలా దినదిన గండంగా సాగు చేస్తున్నామని ఆయన వాపోతున్నాడు. ఒక్క రోజు నీరు లేకున్నా చేతికి వచ్చే దశలో ఉన్న పంట నాశనమైపోతుందని తేజునాయక్ బాధపడుతున్నాడు.

# జల్సాల కోసం బైక్‌ల చోరీ

నస్రుల్లాబాద్: ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ అయాజ్ ఖాన్, మహమ్మద్ సమీరుద్దీన్ శనివారం ఉదయం బీర్కూర్ మండల కేంద్రంలోని కమాన్ వద్ద నంబరు ప్లేటు లేని పల్సర్ బైక్‌పై వస్తూ అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. పోలీసులు వారిని పట్టుకొని విచారించగా ఆరు నెలలుగా మద్యానికి బానిసై ఏ పనీ చేయకుండా జులాయిగా తిరుగుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని పిట్లం, బాన్సువాడ, బీర్కూర్, సదాశివనగర్, గాంధారి, భిక్కనూర్, నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి, ఆర్మూర్, నిజామాబాద్, ఇందల్వాయి, సంగారెడ్డి జిల్లా పెద్ద శంకరంపేట్, కల్హేర్, ఇతర పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇండ్లముందు పార్కింగ్ చేసిన బైక్‌లను రాత్రివేళలో దొంగిలించేవారు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. బీర్కూర్‌లో ఉదయం 5గంటలకు బైక్‌ను దొంగిలించేందుకు రాగా పోలీసులు పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.



నిందితులు నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలో దొంగిలించిన మొత్తం 26 బైక్‌లను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు యువకులు, ఒక మైనర్ ఉన్నట్లు వివరించారు. కేసును ఛేదించిన బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్, బీర్కూర్ ఎస్సై రాజశేఖర్, పిట్లం ఎస్సై నరేశ్, సిబ్బంది వస్సీ, రఘు, సాయిబాబ, శివచరణ్, సంగమేశ్వర్, అశోక్‌ను అభినందించారు.

# చోరీ చేశాడనే అనుమానంతో దళిత యువకుడిని కర్రలతో కొట్టి కారం చల్లారు

మహబూబాబాద్: మహబూబాద్ జిల్లా కొత్తగూడలో దారుణం చోటుచేసుకున్నది. చోరీ చేశాడనే అనుమానంతో దళిత యువకుడిని కర్రలతో కొట్టి కారం చల్లారు.కొత్తగూడ మండలం జంగవానిగూడానికి చెందిన వంకాయల కార్తీక్.. అదే పొగుళ్లపల్లికి చెందిన గద్ద అశోక్ అనే వ్యక్తి వద్ద టెంట్ హౌస్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సౌండ్ బాక్స్‌లో ఉపయోగించే యాంప్లిఫయర్ చోరీకి గురైందని, దానిని ఖానాపూర్‌లో విక్రయించారని అశోక్ గుర్తించారు. దీంతో కొందరు వ్యక్తులతోకలిసి కార్తీక్ ఇంటికి వెళ్లారు. పని ఉందని చెప్పి తన కారులో పొగుళ్లపల్లికి తీసుకొచ్చారు.కార్తీక్‌ను అతని అంగితో గ్రామ పంచాయతీ కిటికీకి కట్టేసి కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన పట్టించుకోని వారు.. అతనికి రక్తం కారుతుండగా ఆ గాయాలపై కారం చల్లుతూ చిత్రహింసలకు పాల్పడ్డారు. స్పృహ కోల్పోయిన కార్తీక్‌ను మళ్లీ అతని ఇంటి వద్ద వదిలేశారు. ఈ ఘటన



నంతా తమ సెల్‌ఫోన్లలో బంధించారు. కాగా, అశోక్ ఫిర్యాదు మేరకు కార్తీక్‌పై చోరీ కేసు, కార్తీక్‌పై దాడి చేసిన ఘటనలో అశోక్‌తోపాటు అతనికి సహాయం చేసినవారిపై పోలీసులు కేసు నమోదుచేశారు.

# సగం కరెంట్ కొనాల్సిందే.. ఎండల తీవ్రతతో పెరిగిన వినియోగం

**- ప్రతిరోజు 150 మిలియన్ యూనిట్ల కొనుగోలు**
**- యాదాద్రి ప్లాంట్ పూర్తయితేనే స్వావలంబన**

హైదరాబాద్: వేసవి తీవ్రత పెరుగుతున్నకొద్దీ విద్యుత్తు అవసరాలు కూడా భారీస్థాయిలో పెరుగుతున్నాయి.
సగం కరెంట్‌ను ఇతర రాష్ట్రాల నుంచే కొనుగోలు చేయాల్సి వస్తున్నది. తాజా పరిస్థితుల ప్రకారం రాష్ట్రంలో రోజుకు 290 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతున్నది. దీంట్లో సగం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతుండగా, 140- 150 మిలియన్ యూనిట్లను ఇతర రాష్ట్రాల నుంచి కొనాల్సి వస్తున్నది. ఈ ఏడాది జనవరి 30న 111.891 మిలియన్ యూనిట్ల విద్యుత్తును కొనుగోలు చేశారు. ఇటీవలి కాలంలో ఇదే అతి తక్కువ. ఆ తర్వాత రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో కొనుగోలుచేయాల్సిన విద్యుత్తు రోజుకు 140 మిలియన్ యూనిట్లు దాటుతున్నది. మార్చి 26న అత్యధికంగా 151 మిలియన్ యూనిట్ల విద్యుత్తును కొనుగోలు చేసింది.
యాదాద్రి పూర్తయితేనే..
రాష్ట్రంలో విద్యుత్తు సమస్యల తీరాలన్నా.. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసే పరిస్థితులు మారాలన్నా యాదాద్రి విద్యుత్తు ప్లాంటు



అందుబాటులోకి రావాలి. నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యం గల ఈ ప్లాంట్‌లో ఇప్పటికే 1600 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు ట్రయల్స్‌కు సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్లగొండ జిల్లా మంత్రులు ఈ ప్లాంట్‌ను సందర్శించారు. జూన్ లేదా జులైలో రెండు యూనిట్లు ప్రారంభించే అవకాశముంది. మిగతా మూడు యూనిట్ల నిర్మాణం పూర్తయ్యి వినియోగంలోకి వస్తే రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో సాధికారత సాధించవచ్చని అధికారులంటున్నారు.

# పెద్దపల్లిలో కొనసాగుతున్న కొప్పుల ఈశ్వర్ 36 గంటల దీక్ష

పెద్దపల్లి: సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన 36 గంటల దీక్ష కొనసాగుతున్నది.
రైతులకు న్యాయం చేయాలంటూ పెద్దపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో ఆయన శనివారం ఉదయం దీక్ష ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుక పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ వంద రోజుల పాలనతో మళ్లీ పదేండ్ల కిందటి దుస్థితి వచ్చిందని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. నమ్మి ఓటు వేస్తే.. అధ్వానమైన పాలనతో అన్ని వర్గాల ప్రజలను అరిగోస పెడుతున్నదని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎవుసానికి ఎలాంటి కష్టాలుండేవో రేవంత్ సర్కార్ వచ్చినంక మళ్లీ మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగు బాటలో ఉండాల్సిన రైతులు నీటి కోసం, కరెంటు కోసం రోడ్లకపైకి వచ్చి ఆందోళన చేస్తున్నరని తెలిపారు. కాలువల్లో నీళ్లు రాక రైతులు కన్నీరు కారుస్తున్నా ఈ సర్కారు ఏ మాత్రం చలించడం లేదని, మొద్దు నిద్ర పోతున్నదని మండిపడ్డారు.
రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, వారిని ఆదుకునేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని స్పష్టం చేశారు. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని, మొద్దు నిద్రపోతున్న రేవంత్ సర్కార్‌ను తట్టి లేపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలనే లక్ష్యంతో రైతు నిరసన దీక్ష చేపట్టామని చెప్పారు. కేసీఆర్ సర్కారు పదేళ్లుగా రైతులు,




ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నదని గుర్తు చేశారు.
కానీ, కాంగ్రెస్ సర్కారు వచ్చిన వంద రోజుల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన దరిద్రం మళ్లీ వచ్చిందని మండిపడ్డారు. రైతులకు కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు ఇప్పటి వరకు 20 లక్షల ఎకరాల పంట పొలాలు సాగునీరందక ఎండిపోయాయని ఆందోళన చెందారు. ఎండిన పంటను తగులబెట్టడం, పశువులను మేపుతూ రైతులు బోరున విలపిస్తున్నా రేవంత్ సర్కార్ కరగడం లేదని, కనీసం ఎండిపోతున్న పంటల సర్వే సైతం చేపట్టడం లేదని విమర్శించారు. ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం పూర్తికాలం నిలువదని, కాంగ్రెస్ సర్కారుకు రైతుల గోస తప్పకుండా తగులుతుందన్నారు.

# ఫేస్ 'బుక్కవుతున్న' అమాయకులు.. ఆ ఖాతాల్లో అశ్లీల ఫొటోలు, వీడియోలు పోస్టుచేస్తున్న సైబర్ నేరగాళ్లు

**తరచూ వినియోగించని అకౌంట్లే టార్గెట్**
**ఖాతాలను హ్యాక్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు**
**రీ-ఓపెన్ చేసేందుకు డబ్బులు డిమాండ్**
**రిపోర్టు చేయడమే మార్గమంటున్న నిపుణులు**
**టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఆన్ చేయాలని సూచన**

హైదరాబాద్: మహబూబాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఫేస్‌బుక్ ఖాతా నుంచి ఇటీవల రోజూ అశ్లీల వీడియోలు, ఫొటోలు పోస్టవుతుండటంతో బంధుమిత్రులంతా ఆయనను తిట్టిపోస్తున్నారు. దీంతో కంగుతిన్న ఆ ఉద్యోగి చాలా కాలం నుంచి ఉపయోగించని తన ఖాతాను పరిశీలించగా.. నగ్నచిత్రాలు, అశ్లీల వీడియోలే కనిపించాయి. అప్పటికే తన అకౌంట్ పాస్‌వర్డ్ మారిపోయినట్టు గుర్తించిన ఆ ఉద్యోగికి రెండ్రోజుల తర్వాత ఓ ఫోన్‌కాల్ వచ్చింది. ఆ ఫేస్‌బుక్ అకౌంట్ నుంచి అశ్లీల వీడియోలు, ఫొటోలు తీసేయ్యాలంటే రూ.25 వేలు ఇవ్వాలని కాలర్లు డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా.. సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంటలో 30 మందితో రిపోర్టు కొట్టిస్తే ఆ అకౌంట్ బ్లాక్ అవుతుందని తెలిసినవారు సూచించారు. దీంతో ఆ ఉద్యోగి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ఖమ్మానికి చెందిన ఓ రైతు సైతం ఇదే వ్యధను అనుభవిస్తున్నాడు.
చాలా కాలం నుంచి ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా ఉన్న ఫేస్‌బుక్ ఖాతాలపై సైబర్ నేరగాళ్లు దృష్టిసారించి ఇలాంటి వేధింపులకు పాల్పడుతున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా పాత ఫోన్‌లోని ఫేస్‌బుక్ అకౌంట్ నుంచి లాగౌట్ కాకుండా కొత్త ఫోన్‌లోనే కొత్త అకౌంట్ క్రియేట్ చేసుకున్నవారి ఖాతాలు, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఆన్‌లో లేని ఖాతాలు, సంవత్సరాల తరబడి ఫేస్‌బుక్ డీపీలు మార్చకుండా ఉన్నవారి ఖాతాలను కేటుగాళ్లు హ్యాక్ చేయడంతోపాటు అవసరమైతే నకిలీ ఖాతాలు సృష్టించి భారీగా డబ్బులు డిమాండ్




చేస్తున్నట్టు స్పష్టమవుతున్నది. ఇలా ఇటీవల ఓ బాధితుడి ఫేస్‌బుక్ ఖాతాను రీ-యాక్టివేట్ చేసేందుకు ఏకంగా రూ.50 వేలు డిమాండ్ చేశారు. కానీ, సైబర్ నేరాలపై అప్పటికే ఆ బాధితుడికి కొంత అవగాహన ఉండటంతో తన ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్ అయిందని, అందులో అశ్లీల ఫొటోలు, వీడియోలు పెడుతున్నది తాను కాదని, రిపోర్ట్ కొట్టి ఆ అకౌంట్‌ను బ్లాక్ చేయాలని కొత్త ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశాడు.
సమస్యలు తొలగాలంటే..
ఫేస్‌బుక్ వినియోగదారులు ఎప్పటికప్పుడు ఆ యాప్‌ను అప్‌డేట్ చేయకపోవడం, దీర్ఘకాలం నుంచి ఫేస్‌బుక్ ఖాతాను ఉపయోగించకపోవడం, డీపీని మార్చకపోవడం, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను ఆన్ చేయకపోవడం వల్లనే సైబర్ నేరగాళ్లు ఇలా రెచ్చిపోతున్నారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బలహీనమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకుంటే ఖాతాలు త్వరగా హ్యాక్ అయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. వీలైనంత వరకు బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోవాలని, డీపీలను తరచుగా మార్చుకోవాలని చెప్తున్నారు. ఒకవేళ ఇప్పటికే మీ అకౌంట్‌ను కేటుగాళ్లు హ్యాక్‌చేసి, డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే https://cybercrime.gov.in/ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. బెదిరింపులకు లొంగిపోయి డబ్బులు చెల్లిస్తే సైబర్ నేరగాళ్లు మళ్లీ మళ్లీ డబ్బులు అడిగి మానసికంగా హింసిస్తారని హెచ్చరిస్తున్నారు

# భవితకు ధీమా ఇంజినీరింగ్ డిప్లొమా.. పదోతరగతి విద్యార్థులకు సువర్ణావకాశం

**మూడేండ్లు పూర్తికాగానే కొలువుల స్వాగతం**
**ఉన్నత చదువులకూ చక్కటి అవకాశాలు**

హైదరాబాద్: మూడేండ్ల కోర్సు పూర్తికాగానే 20కి పైగా సంస్థల్లో స్వాగతం పలికే కొలువులు.ఉన్నత చదువుల వైపు వెళ్లాలనుకుంటే ఉత్తమమైన కోర్సులు. కోర్సు సమయంలోనే 50 శాతం ప్రాక్టికల్స్. ఇంతటి మేలైన అవకాశాలు ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల సొంతం. పదో తరగతి పరీక్షలు ఫలితాలు రాగానే ఎటువైపు వెళ్లాలన్న.. ఏ కోర్సు తీసుకోవాలన్న సందిగ్ధత విద్యార్థులను పట్టిపీడించడం సహజం. ఇలాంటి వారికి ఈ కోర్సులు చక్కటి అవకాశమని సాంకేతిక విద్యామండలి అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే టీఎస్ పాలిసెట్-24 నోటిఫికేషన్ విడుదల కాగా, ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకునే వీలున్నది. ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26 వరకు గడువు ఉన్నది. పాలిసెట్ పరీక్షను మే 24న నిర్వహిస్తారు. వివరాల కోసం విద్యార్థులు www.sbtet.telangana.gov. in వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. సందేహాలుంటే 040-23222192, 80352 33929 నంబర్లలో సంప్రదించవచ్చు.
అనుకూలతలు.. అవకాశాలు
ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో జాబ్ గ్యారెంటీ ఉంటుంది. ఈ కోర్సులు పూర్తి చేయడం వల్ల మూడేండ్లలోనే మంచి ఉద్యోగం పొందవచ్చు. జీవితంలో స్థిరపడొచ్చు. ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలు పూర్తి చేసినవారు అనేక ప్రభుత్వ ఉద్యోగాలకు, జూనియర్ ఇంజినీరింగ్ ఉద్యోగాలకు అర్హులు. ఇంటర్ ఆ తర్వాత నాలుగేండ్ల బీటెక్ చేయడం, ఎంసెట్ పోటీని తట్టుకోవడం కన్నా డిప్లొమా పూర్తిచేసి, ఈసెట్ ద్వారా సులభంగా తక్కువ పోటీతో బీటెక్ సెకండియర్‌లో చేరవచ్చు. పాలిటెక్నిక్‌లో థియరీ, ప్రాక్టికల్స్‌కు 55:50 చొప్పున మార్కులు ఉంటాయి. అదే ఇంజినీరింగ్‌లో ప్రాక్టికల్స్‌కు 20 శాతం మార్కులే



మాత్రమే. దీంతో పలు కంపెనీలు పాలిటెక్నిక్‌తో బీటెక్ పూర్తిచేసిన వారిని ఎంచుకుంటున్నాయి.
విస్తృత ఉద్యోగావకాశాలు
మూడేండ్ల డిప్లొమా పూర్తికాగానే ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, రైల్వే, ఎయిర్‌లైన్స్, సింగరేణి, మైనింగ్ కార్పొరేషన్, ఇండియన్ ఆర్మీ, నేవీ, ట్రాన్స్‌పోర్టు, ట్రాన్స్‌కో, జెన్‌కో, బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, బెట్, బీఎస్ఎన్ఎల్, డిఫెన్స్, ఎన్టీపీసీ వంటి సంస్థల్లో ఏఈఈ, ఏఈ ఉద్యోగాలు పొందవచ్చు. అనేక ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీల్లోనూ ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఇంజినీరింగ్‌తోపాటు, అగ్రికల్చర్ వర్సిటీల్లోని డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, సీడ్ టెక్నాలజీ-ఆర్గానిక్ అగ్రికల్చర్, వెటర్నరీ డిప్లొమా, హార్టికల్చర్ డిప్లొమా కోర్సులతో జీవితంలో స్థిరపడేలా ఉద్యగాలు దొరుకుతాయి.
భవిష్యత్తుకు బంగారు బాటలు పదో తరగతి ఫలితాల తర్వాత ప్రతి అడుగు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా, జీవిత గమ్యాన్ని నిర్ణయించేలా ఉండాలి. ఇందుకు ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కోర్సులు చక్కటి అవకాశం. ఆసక్తి గల విద్యార్థులంతా పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఉద్యోగాలకు దగ్గరి దారిని ఎంచుకోవాలి.

# సరోజినీ నాయుడు భర్త సమాధి కూల్చివేత

బషీర్ బాగ్ : స్వాతంత్ర్య సమరయోధురాలు, నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు భర్త డాక్టర్ ముత్యాల గోవిందరాజులు నాయుడు సమాధి కూల్చివేతకు గురైంది.
హైదర్ గూడ ముత్యాలబాగ్ లోని ఆర్కేఎస్ అపార్ట్ మెంట్ ప్రాంగణంలో ఉన్న ముత్యాల గోవిందరాజులు, ఆయన కుటుంబ సభ్యుల సమాధులను అపార్ట్ మెంట్ సొసైటీ సభ్యులు కూల్చివేశారు.
ఈ విషయంపై ముత్యాల బాగ్ బస్తీకి చెందిన అనిల్ నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోవిందరాజులు నాయుడు, ఆయన కుటుంబ సభ్యుల సమాధులు ఉన్న స్థలాన్ని గతంలో డెవలప్?మెంట్?కు ఇచ్చారని చెప్పారు. మొదట్లో భూములన్నీ గోవిందరాజులు కుటుంబం పేరుపైనే ఉండేవని, కొందరు పేదలకు పంచిపెట్టడంతో వారి ఇంటి పేరున ముత్యాలబాగ్?బస్తీ ఏర్పడిందన్నారు. అపార్ట్ మెంట్ నిర్మాణం కంటే ముందు నుంచే సమాధులు ఉన్నాయని, తాజాగా వాటిని తొలగించి, సదరు భూమిని కబ్జా చేసేందుకు అపార్ట్ మెంట్ సొసైటీ సభ్యులు కుట్ర పన్నారని ఆరోపించారు.
మహనీయుల సమాధులకు రక్షణ లేకపోవడం బాధాకరమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అనిల్ ఫిర్యాదులో కోరారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన నారాయణగూడ పోలీసులు అక్కడి సీసీ టీవీ ఫుటేజ్, హార్డ్ డిస్క్ లను స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# మిస్టర్ బచ్చన్ డైరెక్టర్ హరీష్ శంకర్‌కు బర్త్ డే విషెస్



రవితేజ, జ్యోతిక నటించిన షాక్ సినిమాతో డైరెక్టర్‌గా టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత మాస్ మహారాజాతో మరోసారి మిరపకాయ్ తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్టు అందుకున్నాడు.
ఇక 2012లో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో గబ్బర్ సింగ్ తెరకెక్కించి ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టాడు హరీష్ శంకర్ . టాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ప్రస్తుతం ఈ ఇద్దరి హీరోలతో రెండు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ తీరిక లేకుండా ఉన్న హరీష్ శంకర్ పుట్టినరోజు నేడు.
ఈ సందర్భంగా హీరోలు, ఇండస్ట్రీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఫ్యాన్స్ , ఫాలోవర్లు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. ప్రేక్షకుల నాడి తెలిసిన మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్‌కు మైత్రీ మూవీ మేకర్స్ టీంతోపాటు ఉస్తాద్ భగత్ సింగ్ మెంబర్స్ విషెస్ అందించారు. హరీష్ శంకర్ భవిష్యత్‌లో ప్రేక్షకులను మరింతగా ఎంటర్‌టైన్ చేస్తూ.. ఎన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.
ప్రస్తుతం రవితేజ హీరోగా మిస్టర్ బచ్చన్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసుకున్న టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ లుక్‌లో కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.
మరోవైపు పవన్ కల్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తుండగా.. ఈ సినిమా కూడా చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.

# షారుక్ ఖాన్ పఠాన్ 2 ఇంట్రెస్టింగ్ అప్‌డేట్..
## ఇంతకీ డైరెక్టర్ ఎవరో తెలుసా..?



బాలీవుడ్ స్టార్ యాక్టర్ షారుక్ ఖాన్ పఠాన్ సినిమాతో గ్రాండ్ రీ ఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాపీస్‌ను షేక్ చేయడమే కాదు..
వరల్డ్ వైడ్‌గా రూ.1000 కోట్లకుపైగా వసూలు చేసి నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఆ తర్వాత గతేడాది జవాన్ సినిమాతో ఆడియెన్స్ ను పలుకరించి రికార్డులు సృష్టించాడు. అనంతరం రాజ్ కుమార్ హిరానీ డైరెక్షన్లో డంకీ సినిమాలో నటించగా.. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చింది.
చాలా కాలం తర్వాత బాద్ షా సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బీటౌన్‌లో హల్ చల్ చేస్తోంది. పాపులర్ ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా పఠాన్‌ను స్టాండలోన్ ఫ్రాంఛైజీగా తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నాడట. యశ్ రాజ్ ఫిలిమ్స్ యూనివర్స్‌లో ఈ మూవీ రానుండగా.. ఈ బ్యానర్ లో రాబోయే 8వ ప్రాజెక్టు కానుంది. సిద్దార్థ్ ఆనంద్ కాకుండా సీక్వెల్‌కు కొత్త దర్శకుడు బాధ్యతలు తీసుకోనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఎక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3, వార్ 2, అలియాభట్ సినిమా తర్వాత ఈ ప్రాజెక్ట్ రానుండటంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.
ఫస్ట్ పార్టులో కనిపించిన దీపికాపదుకొనే సీక్వెల్ లో మరోసారి రా ఏజెంట్‌గా కనిపించనుందని టాక్. షారుక్ ఖాన్ ప్రస్తుతం సుజయ్ ఘోష్ డైరెక్ట్ చేస్తున్న కింగ్‌లో నటిస్తున్నాడు. కింగ్ సిద్దార్థ్ ఆనంద్ ప్రొడక్షన్ వెంచర్ కావడం విశేషం. షారుక్ ఖాన్ కింగ్‌లో సుహానా ఖాన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# రష్మిక మందన్నా అభిమానులకు గుడ్ న్యూస్..!




కన్నడ సోయగం రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఈ నేషనల్ క్రష్ రీసెంట్‌గా యానిమల్ సినిమాతో సూపర్ సక్సెస్ అందుకుంది.
ఈ భామ ఖాతాలో భారీ ప్రాజెక్టులే ఉన్నాయి. వీటిలో ఒకటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్. పుష్ప ది రూల్ షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు రష్మిక టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ది గర్ల్‌ఫ్రెండ్ ఈ చితానికి యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయిందని.. 20 రోజులపాటు సాగనున్న ఈ ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్‌లో రష్మిక మందన్నాతోపాటు పలువురు పాపులర్ యాక్టర్లు జాయిన్ అయ్యారని మూడు నెలల క్రితం ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చింది.
ఈ సినిమా అప్‌డేట్ గురించి ఓ అభిమాని రాహుల్ రవీంద్రన్‌కు రిక్వెస్ట్ పెట్టాడు. దీనిపై డైరెక్టర్ రియాక్ట్ అవుతూ..
ది గర్ల్ ఫ్రెండ్ టీజర్‌ను రష్మిక బర్త్ డే అయిన ఏప్రిల్ 5న లాంఛ్ చేయబోతున్నట్టు క్లారిటీ ఇచ్చాడు. ఈ క్రేజీ వార్తతో ఇక త్వరలోనే తమ ఫేవరేట్ హీరోయిన్, నేషనల్ క్రష్ ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రాబోతుందని ఆనందంలో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు.
ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కూడా కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

# తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి.. ఇప్పుడు ఆ యాసలో ఎలా మెప్పిస్తుందో!



'బలిసిందారా.. బొక్కలిరగ్గొడ్తా నకరాలా..!' అని తన తొలి తెలుగు సినిమాలోనే కుర్రకారు గుండెల్లో రౌడీపిల్లగా నిలిచిపోయింది సాయిపల్లవి. 'ఫిదా'లో అచ్చ తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన మాస్ డైలాగులు సూపర్ హిట్ అయ్యాయి. ఆ సినిమాలో భానుమతి పాత్ర కోసం ఈ భామ పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎడ్లబండి తోలడం, బురద పొలంలో ట్రాక్టర్ నడపడం అలవోకగా చేయడం ద్వారా ఔను, భాను ఖతర్నాక్ పిల్ల.. ఒక్కటే పీస్ అనిపించుకుంది! తమిళనాడులో పుట్టినప్పటికీ తెలుగమ్మాయి కన్నా స్పష్టంగా మన భాష మాట్లాడుతుంది. మొదటి చిత్రంలో పక్కా తెలంగాణ పల్లెటూరి పిల్లగా మెప్పించిన ఈ తమిళ సోయగం.. ఈసారి ఉత్తరాంధ్ర యాసలో డైలాగ్స్ చెప్పేందుకు సిద్ధమవుతున్నది. నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్న ఆమె ఆ పాత్ర కోసం సిక్కోలు యాసలో శిక్షణ తీసుకుంటున్నదట. ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు చిత్ర దర్శకుడు చందు మొండేటి ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర మాండలిక నిపుణుడిని నియమించాడని టాక్. తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి ఇప్పుడు ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో ఎలా మెప్పిస్తుందో చూడాలి!

# మనసు అనేది కోతి అని ఊరకే అనరు కదా..: మృణాళ్‌ఠాకూర్




'మరణం అంటే నాకు భయం. ఒకవేళ నేను చనిపోతే నా కుటుంబసభ్యుల పరిస్థితేంటి? అని ఒక్కోసారి ఊహించుకుంటూ ఉంటాను. అప్పుడు తెలియని భయం నన్ను ఆవహిస్తూ ఉంటుంది.
ఓ విధంగా ఇది నా మానసిక దౌర్బల్యం' అంటున్నది అందాలభామ మృణాల్‌ఠాకూర్. ఇటీవల తన వ్యక్తిగత విషయాల గురించి ఇన్‌స్టాలోని అభిమానులతో చిట్‌చాట్ నిర్వహించింది మృణాళ్.
'సెలబ్రిటీగా ఉండటం నిజంగానే అదృష్టం. ఈ ప్రపంచం నిన్ను గుర్తు పడుతుందంటే నువ్వు సాధించినట్టే కదా, అలాగే నీ మాటకు సమాజంలో విలువ ఉంటుంది. సమాజాన్ని మార్చే బలం నీకుంటుంది' అంటూ చెప్పుకొచ్చింది మృణాళ్‌ఠాకూర్. మరి సెలబ్రిటీగా ఉండటం వల్ల నష్టాలు? అనడిగితే..
'కుటుంబంతో ఎక్కువకాలం గడపలేం. ఒక్కోసారి ముఖ్యమైన పరిస్థితుల్లో ఫ్యామిలీకి దూరంగా బతకాల్సొస్తుంది. అసలు ఈ బాధలన్నీ ఎందుకు? చక్కగా ఇరవైల్లోనే పెళ్లాడేసి, ఇద్దరు పిల్లల్ని కనేసి, భర్తతో కలిసి చక్కగా వారానికోసారి రెస్టారెంట్‌కి వెళ్లేసి, హాయిగా తినేస్తూ, జీవితాన్ని సరదాగా గడిపేయొచ్చుకదా.. అని అప్పుడప్పుడు నాకూ అనిపిస్తుంటుంది. మనసు అనేది కోతి అని ఊరకే అనరుకదా..' అంటూ అందంగా నవ్వేసింది మృణాళ్‌ఠాకూర్.

# రియల్ లొకేషన్స్‌లో మంజుమ్మల్ బాయ్స్ తీశాం: దర్శకుడు చిదంబరం



మలయాళ ఇండస్ట్రీలో 200కోట్లు వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు సృష్టించింది 'మంజుమ్మల్ బాయ్స్'. యథార్థ సంఘటనల ఆధారంగా సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారు.
చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెలుగులో ఏప్రిల్ 6న విడుదల చేస్తున్నది. ఈ సందర్భంగా దర్శకుడు చిదంబరం ఎస్ పొదువల్ మాట్లాడుతూ 'కొడైకెనాల్‌లోని గుణ గుహ నేపథ్యంలో నడిచే కథ ఇది.
కేరళ మంజుమ్మెల్ పట్టణానికి చెందిన కొందరు స్నేహితులు గుణ కేవ్స్‌కు వెళతారు. వారిలో ఓ వ్యక్తి గుణ గుహలో చిక్కుకుపోతాడు. అతన్ని రక్షించడానికి మిత్రబృందం చేసిన ప్రయత్నాల నేపథ్యంలో ఈ కథ ఆద్యంతం ఆసక్తిగా నడుస్తుంది. ఈ సినిమా కోసం రియల్ మంజుమ్మెల్ బాయ్స్‌ను కలిసి వివరాల్ని సేకరించాను.
ఈ సినిమా తీయడానికి మూడేళ్ల సమయం పట్టింది. చాలా వరకు రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ జరిపాం. 'గుణ' చిత్రంలోని 'కమ్మని నీ ప్రేమలేఖలే రాసింది హృదయమే..' పాటను ఆ గుహలోనే చిత్రీకరించారు. అందుకే సినిమా ఆరంభంలో ఈ పాటను ఉపయోగించాం. కమల్‌హాసన్ ఈ సినిమా చూసి మంచి ప్రయత్నం చేశారని మమ్మల్ని అభినందించారు. తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కావడం ఆనందంగా ఉంది' అన్నారు.

# దారుణంగా మోసపోయిన బిగ్‌బాస్ బ్యూటీ.. వాళ్ల మాట వింటే ఎంత పనైపోయింది!



ఈ మధ్య సైబర్ నేరాలు ఎక్కువైపోయాయి. అమాయకుల ఆశలు, అవసరాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. రకరకాలుగా మభ్యపెట్టి అకౌంట్లలో దాచుకున్న సొమ్మును కాజేస్తున్నారు. తాజాగా బిగ్‌బాస్ బ్యూటీ, సీరియల్ నటి కీర్త భట్ కూడా సైబర్ నేరగాళ్ల చేతిలో దారుణంగా మోసపోయింది. కొరియర్ కోసం ఓ లింక్‌పై క్లిక్ చేసి సుమారు 2 లక్షల రూపాయలను పోగొట్టుకుంది. ఈ విషయాన్ని తన యూట్యూబ్ ద్వారా వివరంగా తెలియజేస్తూ బాధపడింది. తనకు రావాల్సిన ఓ కొరియర్ ఆలస్యం కావడంతో ఇటీవల ఆమె కొరియర్ వాళ్లకు కాల్ చేసిందట. ఆ తర్వాత కొద్దిసేపటికే మరో నెంబర్ నుంచి కాల్ చేసి మీ అడ్రస్ అప్‌డేట్ లేకపోవడంతో కొరియర్ రాలేదని చెప్పారు. లొకేషన్ అప్‌డేషన్ కోసం వాట్సాప్‌లో అడ్రస్ పంపించమని అడిగారు. వాళ్ల మాటలు నమ్మి కీర్తి భట్ వాట్సాప్‌లో లొకేషన్ షేర్ చేసింది. ఆ తర్వాత నార్మల్ మెసేజ్ చేయమని చెప్పారు. వాళ్లు చెప్పినట్టే కీర్తి భట్ చేసింది. అయితే అడ్రస్ అప్‌డేషన్‌కు రెండు రూపాయలు ఎక్స్‌ట్రా పే చేయాల్సి ఉంటుందని చెప్పి ఒక లింక్ పంపించారు. వాళ్లు పంపించిన లింక్‌పై క్లిక్ చేయగానే 2రూపాయలు కట్ అయ్యాయి. సర్లే అనుకుని కీర్తి భట్ షూటింగ్‌కు వెళ్లిపోయింది. అయితే అర్ధరాత్రి 12 గంటల సమయంలో 99 వేలు కట్ అయినట్టు మెసేజ్ వచ్చింది. ఆ వెంటనే మరో 99వేలు కూడా కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే ఏం చేయాలో అర్థం కాక తన భర్తతో కలిసి సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్‌కు ఫిర్యాదు చేశారు. డబ్బులు కట్ అయిన వెంటనే ఫిర్యాదు చేశారు కాబట్టి వెంటనే వాళ్ల అకౌంట్లు బ్లాక్ చేయించగలిగామని.. కచ్చితంగా డబ్బులు తిరిగి వస్తాయని చెప్పారని కీర్తి భట్ ఆ వీడియోలో తెలిపింది. ఇలాంటి సైబర్ నేరాలు మీకు జరగవచ్చు.. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని కీర్తి భట్ తన ఫ్యాన్స్‌కు సలహా ఇచ్చింది. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించింది.

# మరింత ఆలస్యంగా ఓటీటీలోకి 'ప్రేమలు'.. కారణం అదే!




మలయాళం నుంచి వచ్చి తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన చిత్రం ప్రేమలు . తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం మాలీవుడ్‌లో విడుదలై ఒక్క కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.
ఇక ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్‌ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. మార్చి 08న తెలుగులో విడుదలైన ఈ చిత్రం ఇక్కడ కూడా పాజిటివ్ రెస్పాన్స్‌తో మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఇప్పటివరకు తెలుగులో రూ.15 కోట్లకు పైగా వసూళ్లను తీసుకువచ్చింది. అయితే ఈ సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్ వచ్చిన విషయం తెలిసిందే.
ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సినిమా మార్చి 29 నుంచి మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ అనుకోని కారణాల వల్ల ఈ సినిమా ఓటీటీ వాయిదా పడినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తమిళ తెలుగు వెర్షన్స్‌లో థియేటర్లలో ఆడుతున్న సమయంలో ఓటీటీకి రిలీజ్ చేయడం సబబు కాదని భావించిన నిర్మాతలు ఈ సినిమా ఓటీటీ డేట్‌ను కొన్ని రోజులు వాయిదా వేయమని కోరినట్లు తెలుస్తుంది. కాగా ఈ సినిమా ఓటీటీ డేట్‌పై త్వరలోనే మరో కొత్త డేట్‌ను ప్రకటించనున్నారు.
ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది.

# నితిన్ నయా లుక్స్.. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా

హీరో నితిన్ శనివారం తన పుట్టిన రోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న తాజా సినిమాలు 'రాబిన్‌హుడ్' 'తమ్ముడు' నుంచి స్పెషల్ బర్త్‌డే పోస్టర్స్‌ను విడుదల చేశారు.
'రాబిన్‌హుడ్' చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. వినోదాత్మక యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నితిన్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తాజా పోస్టర్‌లో ఆయన ట్రెండీ లుక్‌లో ట్రస్టైలిష్‌గా ఉన్నారు. సీక్రెట్ ఏజెంట్‌లా ఆయన లుక్స్ అందరిని



ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతాన్నందిస్తున్నారు. ఇక 'తమ్ముడు' చిత్రానికి వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండగా..శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు శనివారం ఈ సినిమా టైటిల్ లోగోతో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నితిన్ ఓ బస్సుపై కూర్చొని తీక్షణమైన చూపులతో కనిపిస్తున్నారు. ఆయన చేతిలో శూలం ఉంది. నితిన్ గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రలో కనిపిస్తారని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్నందిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**